01ATP15F_01ATP15F.qxd 15-04-2023 PM 10:51 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
ఆదివారం 16 ఏప్రిల్ 2023 పేజీలు : 04

# సుస్థిరాభివృద్ధి లక్ష్యసాధన దిశగా కృషి చేయండి





అధికారులను ఉద్దేశించి మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు

**- గడపగడపకు మన ప్రభుత్వం పనులు వేగవంతం చేయాలి**
**-జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు**

**శ్రీసత్యసాయిజిల్లా, ఏప్రిల్ 15, ప్రభాతవార్త ప్రతినిధి:**

సుస్థిరాభివృద్ధి లక్ష్యసాదన దిశగా అధికారులు కృషి చేయాలని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు సంబంధిత అధికారులు ఆదేశించారు. శనివారం స్థానిక కలెక్టరేట్‌లో కలెక్టర్ తన ఛాంబర్ నందు సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు, గడపగడపకు మనప్రభుత్వం పనులపై సంబందిత అధికారులతో వేరువేరుగా సమీక్షా సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఫ్యామిలీ ఫిజిషియన్ విధానం ద్వారా డాక్టర్ సెల్ నెంబర్ డిస్ప్లేలో ప్రదర్శించాలని వైద్యశాఖ జిల్లా అధికారులను ఆదేశించారు. ఓపిసంఖ్య పెంచాలని, నాణ్యమైన వైద్యం అందించాలని, కంటి వెలుగు, ఫీవర్ సర్వే, నమోదు ప్రక్రియ 100 శాతం సంబందిత ఏఎన్ఎంల ద్వారా నమోదుచేయాలన్నారు. స్త్రీశిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కేంద్రాలను బలోపేతం చేయాలని, సిడిపిఓలు క్షేత్ర స్థాయిలో అంగన్‌వాడీ కేంద్రాలను తనిఖీ చేసేలా చూడాలని ఐసిడిఎస్‌పిడిని ఆదేశించారు. వైఎస్ఆర్ సంపూర్ణపోషన్, వైఎస్ఆర్ కిట్లు, నిత్యవసర సరుకుల నిల్వపలు అంశాలపై ఆరాతీయడంతోపాటు పిల్లలకు ఆధార్ అప్‌డేట్ 100శాతం నమోదు చేయాలన్నారు. బరువు తగ్గిన పిల్లలను గుర్తించి తగిన పౌష్టికాహారం అందించాలని, వసతి గృహాలు తనిఖీలు నిర్వహించాలని, ప్రతి వారం సుస్థిరాభివృద్ధి లక్ష్యాలపై ప్రత్యేక సమీక్ష నిర్వహించడం జరుగతుందన్నారు. ఉత్తర ప్రత్యుత్తరాల కొరకు ఈ ఆఫీసులోనే కార్యక్రమాలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అలాగే గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంపై సిపిఓ, గ్రామ, వార్డు సచివాలయాల నోడల్ ఆఫసీర్లు, బత్తలపల్లి, బుక్కపట్నం, ధర్మవరం తలుపుల, రోళ్ళ తదితర మండలాల ఎంపిడిఓలతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడంజరిగిందని, ఇప్పటి వరకు 1466 పనులు మంజూరు కాగా, 995 పనులు వివిధ దశల్లో పురోగతిలో ఉన్నాయని, మిగిలిన పనులను వెంటనే టెక్నికల్ శాంక్షన్ తీసుకోవాలని ఆదేశించారు. పనులు మంజూరైన గ్రౌండింగ్ కాకుండా పెండింగ్‌లో ఉన్న 180 పనులను వెంటనే గ్రౌండింగ్ చేపట్టాలని ఎంపిడిఓలను ఆదేశించారు. ఎప్పటికప్పుడు పనులు చేపడుతూపెండింగ్ లేకుండా పనులు పూర్తి చేయాలన్నారు. పంచాయతీ రాజ్, ఆర్‌డబ్ల్యూఎస్, ఎపిఎస్‌సిడిసిఎల్, ఎంఎయుడి శాఖల పరిధిలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులను ఆయా శాఖల అధికారులతో సమన్వయంచేసుకొని పని చేసి ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా వేగంగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ ఎస్.వి.కృష్ణారెడ్డి, డిసిహెచ్ఓ తిప్పేంద్ర నాయక్, బిసి సంక్షేమ అధికారి నిర్మలజ్యోతి, ఐసిడిఎస్ పిడి లీలకుమారి, సాంఘిక సంక్షేమ శాఖ అధికారి శివరంగ ప్రసాద్, గిరిజన సంక్షేమ శాఖ అధికారి మోహన్ రావు, ఆరోగ్యశ్రీ కో ఆర్డినేటర్ ప్రతాప్ రెడ్డి, శంకర్ రెడ్డి, సిపిఓ విజయ్‌కుమార్, జిఎస్‌డబ్ల్యూ నోడల్ ఆఫీసర్‌లు శివారెడ్డి, శంకర్ రెడ్డి, కో ఆర్డినేటర్ హిమవాణి,ఎంపిడిఓలు మల్లికార్జున, శ్రీనివాసులు, మమత, రామానాయక్, రామారావు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సీఎం సభకు శరవేగంగా ఏర్పాట్లు





ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్ ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు

**అనంతపురం, ఏప్రిల్ 15 ప్రభాతవార్త బ్యూరో**

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నార్పలలో నిర్వహించనున్న బహిరంగ సభకు శర వేగంగా ఏర్పాట్లు జరుగుతున్నాయని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి వెల్లడించారు. శనివారం ఉదయం నార్పల మండల కేంద్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సభ కోసం చేపడుతున్న ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి, ఎమ్మెల్సీ తలశీల రఘురాం, రాష్ట్ర విద్యా సలహాదారులు ఆలూరు సాంబశివారెడ్డి, జిల్లాఎస్పీ కంచి శ్రీనివాసరావులు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. కస్తూర్బా బాలికా విద్యాలయంలో హెలీ ప్యాడ్ నిర్మాణం పూర్తి చేశామన్నారు. హెలీ ప్యాడ్ నుంచి సభా ప్రాంగణం వరకు అత్యున్నత భద్రతా ప్రమాణాలు పాటించనున్నామన్నారు. నేటి మద్యాహ్నానికి సభా తోరణం నిర్మాణం పూర్తి అవుతుందన్నారు. సోమవారం నాటి సభకు యుద్ధ ప్రాతిపదికన ఏర్పాట్లను పూర్తి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ మధుసూధన్, అడిషనల్ ఎస్పీ నాగేంద్రుడు, ఆర్‌ఆర్‌బిఎస్‌ఈ ఓబుల్‌రెడ్డి, ఇన్‌చార్జ్ డిఎంహెచ్‌ఓ యుగంధర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఏఐసిసి బెంగుళూరు నగర పరిశీలకుడిగా రఘువీరారెడ్డి



**అనంతపురం, ఏప్రిల్ 15 ప్రభాతవార్త బ్యూరో**

కర్ణాటక అసెంబ్లీఎన్నికల నేపథ్యంలో అఖిల భారత కాంగ్రెస్ కమిటీ (ఏఐసిసి) పరిశీలకులను నియమించింది. ఈ మేరకు ఏఐసిసి ఒక ప్రకటన విడుదల చేసింది. బెంగుళూరు సిటీకి ఐదుగురిని పరిశీలకులుగా నియమించింది. ఇందులో ఉమ్మడి అనంతపురం జిల్లాకు చెందిన మాజీ పిసిసి అధ్యక్షులు, మాజీ మంత్రి ఎన్.రఘువీరారెడ్డి ఉన్నారు. అలాగే మరో 29 మందిని అసెంబ్లీ నియోజకవర్గ స్థాయి పరిశీలకులను నియమించింది.

# హోమియో వైద్యులు జి.వి.చలపతి సేవలు ఎనలేనివి

**- ఆర్ట్స్ కళాశాలలో హోమియో వైద్య హెల్త్‌కేర్ ప్రారంభ కార్యక్రమంలో ఆర్‌జె రత్నాకర్, ఎమ్మెల్యే అనంత**



హోమియో కేంద్రాన్ని ప్రారంభిస్తున్న సత్యసాయి సెంట్రల్ ట్రస్టు మేనేజింగ్ ట్రస్టీ రత్నాకర్, ఎమ్మెల్యే అనంత



ఆసుపత్రి ప్రారంభం అనంతరం జివి కుటుంబీకులు, సన్నిహితులతో రత్నాకర్, ఎమ్మెల్యే అనంత

**అనంతపురం సిటీ, ఏప్రిల్ 15 ప్రభాతవార్త**

ప్రముఖ హోమియో వైద్యులు, దివంగత డాక్టర్ జివి.చలపతి హోమియో వైద్య అభివృద్దిలో చేసిన సేవలు మరువలేనివని సత్యసాయి సెంట్రల్ ట్రస్టు మేనేజింగ్‌ట్రస్టీ ఆర్‌జె రత్నాకర్, అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డిలు కొనియాడారు. నగరంలోని ఆర్ట్స్ కళాశాల ఆవరణంలో నూతనంగా నిర్మించిన జివి చలపతి మెమోరియల్ ప్రైమరీ హెల్త్ కేర్ సెంటర్‌ను శనివారం ఆర్‌జె రత్నాకర్‌తోకలిసి ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రముఖ హోమియో వైద్యునిగా జివి చలపతి దేశంలోని అనేక ప్రాంతాల్లో శిక్షణను ఇచ్చి ఎందరినో వైద్యులుగా తయారు చేశారన్నారు. హోమియో వైద్యంలో డాక్టర్ చలపతి స్పూర్తితో ఎందరో ఉచిత వైద్యసేవలు అందిస్తున్నారని కొనియాడారు. నగర ప్రజలకు మరింత హోమియో వైద్యాన్ని అందుబాటులోకి తీసుకొచ్చేలా జివి చలపతి మెమోరియల్ ప్రైమరీ హెల్త్ కేర్ సెంటర్ ప్రారంభించడం గొప్ప కార్యక్రమం అన్నారు. తమ వంతు సహకారాన్ని సంస్థకు అందిస్తామని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ దివాకర్‌రెడ్డి, ఫస్ట్ రోడ్ శివాలయం మాజీ చైర్మన్ బిజె.వేణుతోపాటు, మార్కెట్ యార్డు చైర్మన్ ఏకెఎస్ ఫయాజ్, వివేకా నంద జ్ఞాన కేంద్రం నిర్వహకులు రాజశేఖర్‌రెడ్డి, కార్పొరేటర్ శేఖర్‌బాబు, జివి చలపతి కుటుంబీకులు హోమియో వైద్యులు పాల్గొన్నారు.

# ఈ సారి ధర్మవరం ఎంఎల్ఏ నేనే..!!

**- నిరుత్సాహం వద్దు - కార్యకర్తలకు గోనుగుంట్ల ధైర్యం**



కార్యకర్తలతో సమావేశమైన గోనుగుంట్ల సూర్యనారాయణ

**ధర్మవరం టౌన్; ఏప్రిల్ 15 ప్రభాతవార్త**

రానున్న ఎన్నికల్లో ధర్మవరం ఎంఎల్ఏగా తానే గెలుస్తానని, కార్యకర్తలు నిరుత్సాహానికి గురికావద్దని మాజీ ఎంఎల్ఏ గోనుగుంట్ల సూర్యనారాయణ ధైర్యం చెప్పారు. శనివారం తన వ్యక్తిగత కార్యాలయంలో ఆయన కార్యకర్తలతో గడిపారు. ఎవరెన్ని చెప్పినా తానే ఎంఎల్ఏగా ఉంటానని బరోసా ఇచ్చారు. ధర్మవరం ప్రజలు తనను కోరుకుంటున్నారని తెలిపారు. ధర్మవరంలో కబ్జాలు, దౌర్జన్యాలు, దందాలు, రౌడీయిజం పోవాలంటే తాను ఎంఎల్ఏ కాకతప్పదన్నారు. ధర్మవరం అభివృద్ధి, సంక్షేమం తన ద్వారానే సాధ్యమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఇదంతా జరగాలంటే తాను ధర్మవరం ఎంఎల్ఏగా రావాల్సిందేనన్నారు. తాను ఇతర రాష్ట్రాల్లో వ్యాపారం చేసి సంపాదించిన డబ్బులో కొంతమేర ప్రజలకోసం ఖర్చుచేస్తున్నాననితెలిపారు. ఇప్పటి ధర్మవరం వైసిపి నాయకుల మాదిరీ ప్రజల నోళ్లు కొట్టి సంపాదించలేదని స్పష్టం చేశారు. ఆందోళనకు గురికాకుండా ఎవరిపనులు వారు చేసుకుంటూ ఉండాలని ఆయన సూచించారు. కాగా వైసిపియేతర ఓట్లను తొలగించే కార్యక్రమం ప్రారంభం అయ్యిందని దీన్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆయన కార్యకర్తలకు సూచించారు. అధికారపార్టీ నాయకులు దొంగ ఓట్లను చేర్పిస్తున్నట్లు కూడా తన దృష్టికి వచ్చిందని దాన్ని కూడా గుర్తించి తన దృష్టికి తీసుకరావాలని ఆయన కోరారు. ఎన్నికల్లో ఓటర్ల జాబితా కీలకమని, దాని పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆయన కోరారు. గోనుగుంట్ల ఇచ్చిన బరోసాతో కార్యకర్తలు కేరింతలు కొట్టారు.కార్యక్రమంలో పెద్దఎత్తున నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

**దివ్యాంగునికి రూ.20వేలు ఆర్థిక సాయం:**



బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం చేస్తున్న గోనుగుంట్ల

అనారోగ్యంతో రెండుకాళ్లు పోగొట్టుకుని ఇబ్బందులు పడుతున్న వ్యక్తికి గోనుగుంట్ల సూర్యనారాయణ రూ.20వేలు అందజేశారు. బత్తలపల్లి మండలం సంగాల తండాకుచెందిన జింకల నారప్ప దుస్థితిని గమనించిన గోనుగుంట్ల బాదిత కుటుంబ సభ్యున్ని తన కార్యాలయానికి పిలిపించి నగదు అందజేశారు. కుటుంబ పోషణ భారమై కష్టాలుపాలైన ఒక నిరుపేద తన కుటుంబాన్ని ఆర్థిక సాయంతో ఆదుకోవడాన్ని గోనుగుంట్లను పలువురు ప్రశంసించారు.

# బిజెపిని ఓడించడమే దేశభక్తి

**- రాజ్యాంగ వ్యవస్థలన్నీ రాజకీయ అంగాలుగా మారాయి - ప్రజా స్వామ్యం రద్దు చేయబడుతోంది**
**- సిపిఎం జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి - బాగేపల్లిలో అట్టహాసంగా సిపిఎం నామినేషన్ దాఖలు**



మాట్లాడుతున్న సిపిఎం జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి

**అనంతపురం, ఏప్రిల్ 15 ప్రభాతవార్త బ్యూరో**

బిజెపి హయాంలోప్రజాస్వామ్యం రద్దు చేయబడుతోందని సిపిఎం జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్నికల్లో బిజెపిని ఓడించి దేశ భక్తిని చాటుకోవాలని పిలుపునిచ్చారు. కర్ణాటకలో జరుగుతున్న అసెంబ్లీ ఎ న్నికల నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రారంభమైంది. శనివారం ఉదయం బాగేపల్లి అసెంబ్లీ నియోజకవర్గానికి డాక్టర్ అనిల్‌కుమార్ సిపిఎం అభ్యర్థిని నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా బాగే పల్లి పట్టణంలో నేషనల్ కాలేజీ నుంచి కెబిహెచ్‌గ్రౌండ్స్ వరకు భారీ ప్రదర్శన చేపట్టారు. ఈ ప్రదర్శనకు నియోజకవర్గం పరిధిలని అనేక గ్రామాల నుంచి పిల్లలు, 80 ఏళ్ల ముసలి వాళ్ల వరకు ఎర్రజెండాలను చేతపట్టుకుని కదం తొక్కారు. సిపిఎంకు జై అంటూ.. అనిల్ కుమార్‌ను గెలిపించుకుందామంటూ నినాదాలుచేస్తూ సాగిన ప్రదర్శనతో బాగేపల్లి పట్టణం ఎరుపెక్కింది. అనంతరం సిపిఎం చిక్‌బళ్లాపూర్ జిల్లా కార్యదర్శి మునివెంకటప్ప అధ్యక్షతన జరిగిన బహిరంగ సభకు సిపిఎం జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సభలో జెడిఎస్ రాష్ట్ర నాయకులు రామకృష్ణారెడ్డి, మహ్మద్ నూరుల్లా సభల్లో పాల్గొని మద్దతునిచ్చారు. సభ ప్రారంభానికి ముందు మాజీ ఎమ్మెల్యే జివి.శ్రీరామిరెడ్డి వర్ధంతిని పురస్కరించుకుని పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏచూరి మాట్లాడుతూ.. కేంద్రంలో అధికారంలో నున్న బిజెపి ప్రజాస్వామ్యాన్ని పూర్తిగా రద్దు చేసే విధంగా ముందుకు పోతోందని విచారం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యానికి నాలుగు మూల స్తంభాలైన లౌకిక వాదం, సౌభ్రాతృత్వం, సామాజిక న్యాయం, ఫెడరలిజం అనే ఈ నాలుగు అంశాలకు ముప్పు వాటిల్లిందని చెప్పారు. రాజ్యాంగ బద్ధంగా ఏర్పడిన గవర్నర్ వ్యవస్థ, సిబిఐ, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ వంటి వ్యవస్థలను రాజకీయ అంగాలుగా మారిపోయాయని చెప్పారు. తమకు అనుకూలంగా ఎవరు లేకపోయినా వారికి వ్యతిరేకంగా ఇవి పనిచేస్తున్నాయన్నారు. ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికైన ప్రభుత్వాలను సైతం బిజెపిపై వాటిని వినియోగించుకుని తమ ప్రభుత్వాలను ఏర్పాటు చేస్తోందని చెప్పారు. కర్ణాటక, గోవా, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర రాష్ట్రాల్లో మైనార్టీ ప్రభుత్వంగా ఉన్నప్పటికీ ఇతర పార్టీల నేతలను తీసుకుని అధికార పగ్గాలను చేపట్టిందని గుర్తు చేశారు. ఆర్థిక విధానాల్లోనూ కేంద్రం పేదలకు కొట్టి పెద్దలకు కట్టబెట్టే చర్యలు చేపడుతోందని విమర్శించారు. పేదలపైన భారాలు పెంచుతూ కార్పోరేట్ సంస్థలకు ఈ ఏడు సంవత్సరాల కాలంలో రూ.11 లక్షల కోట్లు మాఫీ చేసిందని గుర్తు చేశారు. పేదల ఆదాయాలు గణనీయంగా పడిపోతున్నాయని విచారం వ్యక్తం చేశారు. ఎనిమిది సంవత్సరాల్లో ఒకసారి కూడా కనీస వేతనాల్లో పెరుగుదల లేదని చెప్పారు. నిరుద్యోగం రికార్డు స్థాయిలో పెరిగిపోయిందన్నారు. ఇంత పెద్ద ఎత్తున అసమానతలు పెరుగుతున్నా పట్టించుకోవడం లేదని విమర్శించారు. పైగా ప్రజల మధ్య మత విద్వేషాన్ని రగిల్చే ప్రయత్నాలు ముమ్మరం చేస్తోందన్నారు. కర్ణాటకలోనూ ఇదే రకంగా మత విద్వేషాగ్నిని రగిల్చే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలంటే బిజెపిని ఓడించడమే మార్గమని చెప్పారు. కర్ణాటక ఎన్నికల్లో బిజెపిని ఓడించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఉమేష్, కర్ణాటక రాష్ట్ర కార్యదర్శి బసవరాజు, కార్యదర్శి వర్గ సభ్యులు వరలక్ష్మి, ప్రకాష్, చిక్‌బళ్లాపురం, జిల్లా కార్యదర్శి మునివెంకటప్ప తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమానికి హాజరైన సిపిఎం నాయకులు, కార్యకర్తలు

అధికారులకు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం



# పత్తికొండ నియోజకవర్గ పాదయాత్రలో పరిటాల శ్రీరామ్





పత్తికొండలో నారా లోకేష్‌తోపాటు అడుగులు వేస్తున్న పరిటాల శ్రీరామ్

**అనంతపురం, ఏప్రిల్ 15 ప్రభాతవార్త బ్యూరో**

తెలుగుదేశం పార్టీ యువనేత, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర అనంతపురం జిల్లా ముగించుకుని నంద్యాల జిల్లాకు చేరుకున్న విషయం విధితమే.. పత్తికొండ నియోజకవర్గంలో జరుగుతున్న నారా లోకేష్ యువగళం పాదయాత్రలో శనివారం ధర్మవరం నియోజకవర్గం టిడిపి ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

## మట్టి నమూనా సేకరణలో శిక్షణ


మట్టి నమూనా సేకరిస్తున్న దృశ్యం

**బెలుగుప్ప, ఏప్రిల్ 15 ప్రభాతవార్త :** మండల కేంద్రంలో మండల వ్యవసాయ కార్యాలయంలో, వ్యవసాయ అధికారి పృథ్వీ సాగర్ ఆధ్వర్యంలో మట్టి సేకరణ శిక్షణ అందించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ.. మండలంలో ఉండే రైతు పొలాల్లో 20 నుంచి 30 మంది రైతులతో ఆ పొలాలలో ఉండే మట్టిని సేకరించి ఏ విధంగా ఏ పంట వేసుకోవాలి, వేసుకోరాదు, ఆ పంట నమూనాలను పరిశీలించి, రైతులకు తెలియజేస్తారు. ఆ తర్వాత పంటలను పొలాల్లో వేసుకోవచ్చని తెలిపారు. మండలంలో ఆర్‌బికె కేంద్రాల్లో ప్రతి వ్యవసాయ అధికారి ఆ నమూనాలను సేకరించి, మండల కేంద్రంలోకి తరలించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు, ఆర్‌బికెల్లో పని చేసే వ్యవసాయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సరస్వతి పూజ కార్యక్రమం


సరస్వతి దేవికి పూజా అలంకరణ

**బెలుగుప్ప, ఏప్రిల్ 15 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని సన్‌రైజర్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థులు సరస్వతి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సరస్వతి దేవి చిత్రపటాన్ని అలంకరించి పూజలు నిర్వహించారు. ఈ సంవత్సరంలో చదువుతున్న విద్యార్థులు మంచి మార్కులు సాధించాలని కరస్పాండెంట్ మారెన్న తెలిపారు. వచ్చిన తల్లిదండ్రులకు తీర్థ ప్రసాదాలు అందజేస్తూ.. కార్యక్రమాన్ని ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## మట్టి నామూనా సేకరణపై వ్యవసాయ సిబ్బందికి ఒక్క రోజు శిక్షణ కార్యక్రమం


ఆర్‌బికె సిబ్బందికి శిక్షణ ఇస్తున్న దృశ్యం

**బొమ్మనహాళ్, ఏప్రిల్ 15 ప్రభాత వార్త :** మండల పరిధిలోని ఉద్దే హాళ్ గ్రామంలోగల ఆర్‌బికెలో వ్యవసాయ సిబ్బందికి భూసార పరీక్ష తోపాటు మట్టి నమూనా సేకరణపై ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్లు మండల వ్యవసాయ అధికారి అహ్మద్ బాషా తెలిపారు.


మట్టి నమూనాను స్వీకరిస్తున్న దృశ్యం

అనంతరం ఆయన మాట్లాడుతూ.. మండల పరిధిలో 15 ఆర్‌బికె కేంద్రాలలో వ్యవసాయ సిబ్బందికి వ్యవసాయ కమిషనర్ ఆదేశాల మేరకు భూ పరీక్ష, మట్టి నమూనా సేకరణపై శిక్షణ కార్యక్రమం నిర్వహించామన్నారు. రైతులు వారివారి భూములన్నింటిలో 500 గ్రాముల సేకరించి భూసార పరీక్ష కేంద్రం, అనంతపురంకు పంపాలని ఆర్‌బికె సిబ్బందికి ఆదేశాలిచ్చినట్లు తెలిపారు. ప్రస్తుతం రైతులు ఏ పంట సాగు చేశారు, సీజన్‌లో ఏ పంటలు సాగు చేస్తారు అని అడిగి తెలుసుకోవాలని, రాబోవు ఖరీఫ్లఓ రైతులు సాగు చేసే పంటలకు తగిన ఎరువులు ఏ మోతాదులో రసాయనిక, క్రిమి సంహారక మందులు వాడాలో రైతులకు అవగాహన కల్పించ వచ్చని వారు తెలిపారు. తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి సాధించ వచ్చని రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు అన్ని ఆర్‌బికెల సిబ్బంది పాల్గొన్నారు.

## చలివేంద్రం ఏర్పాటు


చలివేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్న దృశ్యం

**శెట్టూరు, ఏప్రిల్ 15 ప్రభాతవార్త :** ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మాన్యశ్రీ ఉసురుపాటి బ్రహ్మయ్య ఆదేశాల మేరకు మండల కమిటీ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. రాష్ట్ర ఎమ్మార్పిఎస్ సీనియర్ నాయకులు చిన్నోళ్ల తిరుపాల్ మాదిగ, అనంతపురం జిల్లా ఎమ్మార్పిఎస్ నాయకులు గుంతకల్లు బీమ్ లింగ మాదిగ, మెచ్చేరి జయప్రకాష్ మాదిగ, సాకే గురుమూర్తి మాదిగ సూచనల మేరకు డాక్టర్ బిఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా మండల కేంద్రంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథులుగా ఉపాధ్యాయులు అబ్దుల్ వహాబ్ ఖాన్, జిల్లా ఎమ్మార్పిఎస్ కో కన్వీనర్ సాకే గురుమూర్తి పాల్గొని చలివేంద్రంను ఓపెన్ చేయడం జరిగింది. ఈ చలివేంద్రం ద్వారా నిత్యం మండల కేంద్రంకు వచ్చు ప్రజలు వినియోగించుకవోఆలని, ప్రజల కోసం ఇలాంటి సేవా కార్యక్రమాలు ఎమ్మార్పిఎస్ మండల కమిటీ ద్వారా మరెన్నో భవిష్యత్తులో చేయాలని ఉపాధ్యాయులు అబ్దుల్ వహబ్‌ఖాన్, ఈ కార్యక్రమాన్ని ఉదే ్దశించి తెలిపారు. ఈ కార్యక్రమంలో రామాంజినేయులు, అనుంపల్లి రామన్న, ఎన్ఆర్ శివ, అనిల్‌కుమార్, కృష్ణపురం బాబు, మారుతి, కృష్ణాపురం శెట్టూరు మండల గౌరవ అధ్యక్షులు అనుపల్లి మారెన్న, శెట్టూరు మండల అధ్యక్షులు వెట్టి తిప్పేస్వామి, మండల నాయకులు బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఈతకువెళ్ళి బాలుడు పునిత్ మృతి



**బ్రహ్మసముద్రం ఏప్రిల్ 15 ప్రభాతవార్త, :** మండలంలోని భైరవానితిప్ప పంఛాయితీ పోలేపల్లి గ్రామంలో పక్కనేవున్న బీటీపి కుడికాలువలోకి ఈతకువెళ్ళి బాలుడు వడ్డే పునిత్ (7) సంవత్సరాల బాలుడు శనివారం మృతిచెందాడు. వడ్డే రవి అనితలు కుమారుడు పునిత్ స్నానానికి వెళ్ళి మృతి చెందిన బాలున్ని చూసి తల్లితడ్రి బందువులు కన్నీరు మున్నీరుఅయ్యారు

## పట్టణ సమస్యలు పరిష్కరించండి

**హిందూపురం, ఏప్రిల్ 15 ప్రభాతవార్త**

పట్టణంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని హిందూపురం కాంగ్రెస్ నాయకులు మున్సిపల్ కమీషనర్ ప్రమోద్‌కుమార్‌ను కలిసి కోరారు. సూగూరు, చౌడేశ్వరికాలనీ, కొట్నూరు వద్ద నూతనంగా బ్రిడ్జిలను ఏర్పాటు చేయాలని పట్టణంలో ట్రాఫిక్ సిగ్నల్ వ్యవస్థ ఏర్పాటు చేయాలని అదేవిధంగా పట్టణంలో డ్రైనేజీలు, రోడ్ల అభివృద్ధి, తాగునీటి సమస్యలను పరిష్కరించాలని ఈ సందర్బంగా కాంగ్రెస్ నాయకులు కమీషనర్‌ను కోరారు. కమీషనర్‌ను కలిసిన వారిలో బాలాజీమనోహర్, వున్నారు.


కమీషనర్‌కు పుష్పగుచ్చం అందచేస్తున్న కాంగ్రెస్ నాయకులు

## భూసారపరీక్షపై ఆర్‌బికె సిబ్బందికి శిక్షణ


భూసారపరీక్షపై ఆర్‌బికె సిబ్బందికి శిక్షణ ఇస్తున్న దృశ్యం

**లేపాక్షి, ఏప్రిల్ 15 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన లేపాక్షిలోని లేపాక్షి-3 రైతు భరోసా కేంద్రంలో మండల వ్యవసాయాధికారి శ్రీలత అధ్యక్షతన మండలంలోని ఆర్‌బికె సిబ్బందికి భూసారపరీక్షపై శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మట్టి నమూనా ఎలా సేకరించాలి, మరియు మట్టి నమూనా పరీక్ష యొక్క ఆవశ్యకత గురించి వివరించారు. అలాగే నేలలోని సూక్ష్మ మరియు స్థూల పోషకాలు, ఉదజని సూచిక, ఈసి, ఆర్గానిక్ కార్బన్ గురించి పంటకు ఏ విధంగా ఉపయోగపడుతాయో వివరించారు. అలాగే రైతుభరోసా కేంద్రాలద్వారా మట్టి నమూనాలు సేకరించి రైతులకు మట్టి నమూనాల ఫలితాలు రైతులకు అందచేయాలన్నారు. మట్టి నమూనా పరీక్ష వల్ల భూమిలోని ఎరువు నిలువ, పంటకు అవసరమైన పోషకాలు గురించి నేలసారవంతమైన మరియు సమగ్ర పోషకాల గురించి ఈ మట్టి నమూనా పరీక్ష ద్వారా పొందవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఎఇఒ, ఆర్‌బికె సిబ్బంది పాల్గొన్నారు.

## మున్సిపల్ కాంప్లెక్స్ వద్ద వ్యాపారులను ఖాళీ చేయించండి


కమీషనర్‌కు వినతిపత్రం అందచేస్తున్న వ్యాపారులు

**హిందూపురం టౌన్, ఏప్రిల్ 15 ప్రభాతవార్త**

హిందూపురం పట్టణంలోని మున్సిపల్ కాంప్లెక్స్ వద్ద వున్న వ్యాపారులను ఖాళీ చేయించాలని మున్సిపల్‌షాపింగ్ కాంప్లెక్స్ మార్కెట్ అసోసియేషన్ సభ్యులు శనివారం మున్సిపల్ కమీషనర్ ప్రమోద్‌కుమార్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వ్యాపారులు మున్సిపల్ నూతన షాపింగ్ కాంప్లెక్స్‌లో పది నెలల క్రితం వేలం పాటలో రూములు దక్కించుకుని వ్యాపారాలు నిర్వహిస్తున్న క్రమంలో షాపింగ్ కాంప్లెక్స్ వద్ద మరొక కూరగాయల మార్కెట్‌కు అనుమతి ఇచ్చారని దీంతో రూములకు లక్షలు చెల్లించిన మాకు వ్యాపారం జరగడంలేదని ఇదే విషయంపై గత మున్సిపల్ కమీషనర్, ఎంఎల్‌సి ఇక్బాల్‌ను కలిశామని ఖాళీ చేయిస్తామని చెప్పి నెలలు గడుస్తున్నా కాంప్లెక్స్ వద్ద వ్యాపారులను ఖాళీ చేయించలేదని వెంటనే రైతుబజార్ వద్ద వున్న వ్యాపారులను ఖాళీ చేయించి తమకు న్యాయం చేయాలని వారు కోరారు.

## కమీషనర్‌ను కలిసిన బిజెపి నాయకులు


కమీషనర్‌ను సన్మానిస్తున్న బిజెపి నాయకులు

**హిందూపురం టౌన్, ఏప్రిల్ 15 ప్రభాతవార్త**

హిందూపురం మున్సిపల్ కమీషనర్‌గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన ప్రమోద్‌కుమార్‌ను శనివారం బిజెపి నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కమీషనర్‌ను శాలువా, పూలమాలలతో సత్కరించి మున్సిపల్ పరిధిలోని సమస్యలను పరిష్కరించాలని కోరారు. కమీషనర్ స్పందిస్తూ తమ దృష్టికి వచ్చిన సమస్యలను తప్పకుండా పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి పిడి పార్థసారధి, పట్టణాధ్యక్షులు శంకర్, అనిల్‌కుమార్, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

## గుండుమల తిప్పేస్వామి బాధ్యతల స్వీకరణ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

### - రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్‌మూర్తి


రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్‌మూర్తి

**గుడిబండ, ఏప్రిల్ 15 ప్రభాతవార్త**

గుండుమల తిప్పేస్వామి సమన్వయకర్త బాధ్యతల స్వీకరణ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని తెలుగుదేశం పార్టీ శ్రేణులను తేదేపా రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మూర్తి కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు మడకశిర నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సమన్వయకర్తగా మాజీ ఎమ్మెల్సీ తెలుగుదేశ పార్టీ ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామిని నియమిస్తూ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కింజరపు అచ్చంనాయుడు ఆదేశాలు జారీ చేసారని నేటి నుంచి మడకశిర నియోజకవర్గం తెలుగుదేశ ంపార్టీ బాధ్యతలను పూర్తిస్థాయిలో గుండుమల తిప్పేస్వామికి అప్పజెప్పడమైందని, సమన్వయకర్తగా బాధ్యతల స్వీకారోత్సవాన్ని ఏప్రిల్ 17వ తేదిన ఉదయం 10 గంటలకు ఏర్పాటు చేయడమైందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షులు బికె.పార్థసారధి, మడకశిర నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ పరిశీలకులు తదితరులు హాజరు కానున్నారు.

## మడకశిర తేదేపా ఇన్‌చార్జ్‌గా గుండుమల తిప్పేస్వామిని నియమించడం హర్షించ దగ్గ విషయం

### - టిఎన్‌టియు అధ్యక్షులు బాలేపల్లి రాజు


టిఎన్‌టియు అధ్యక్షులు బాలేపల్లి రాజు

**గుడిబండ, ఏప్రిల్ 15 ప్రభాతవార్త :**

గత కొన్ని రోజులుగా ఊరిస్తున్న మడకశిర నియోజకవర్గ ఇన్‌చార్జ్ పదవిని గుండుమల తిప్పేస్వామికి కట్టబెట్టడం హర్షించ దగ్గ వియమని టిఎన్‌టియుసి అధ్యక్షులు బాలేపల్లి రాజుతెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మడకశిర నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా ఎల్లప్పుడూ అండగా ఉంటూ నేనున్నానంటూ భరోసానిస్తున్న గుండుమల తిప్పేస్వామికి మడకశిర నియోజకవర్గంలో పూర్తి బాధ్యతలను అప్పగించడంతో కొండంత ధైర్యం వచ్చిందని ఆయననాయకత్వంలో పని చేయడానికి తెలుగుదేశం పార్టీ కార్యకర్తలంతా సిద్దంగా ఉన్నారని ఎలాగైనా ఈసారి చంద్రబాబునాయుడును ముఖ్యమంత్రిని చేయడమే ధ్యేయంగా పని చేస్తామని తెలిపారు.

## కంప్లీ క్షేత్రం బీజేపీ నుంచి టి.హెచ్.సురేష్‌బాబు నామినేషన్


కంప్లీలో నామినేషన్ దాఖలు చేస్తున్న బీజేపీ అభ్యర్థి టి.హెచ్.సురేష్‌బాబు. చిత్రంలో మంత్రి శ్రీరాములు ఉన్నారు.

**బళ్లారి, ఏప్రిల్15, ప్రభాతవార్త ;**

కంప్లీ అసెంబ్లీ క్షేత్రం బీజేపీ అభ్యర్థిగా మాజీ ఎమ్మెల్యే టి.హెచ్.సురేష్‌బాబు శనివారంనాడు నామినేషన్ సమర్పించారు. కంప్లీలోని పురసభ కార్యాలయంలో ఎన్నికల అధికారి డా.నయనకు నామినేషన్ పత్రాలు సురేష్‌బాబు అందజేశారు. దీనికిముందు పట్టణంలోని మెయిన్‌రోడ్డులో బీజేపీ కార్యాలయం నుంచి వందలాది మంది పార్టీ కార్యకర్తలు, సురేష్‌బాబు అభిమానులు బైకు ర్యాలీ చేపట్టారు. అనంతరం పురసభ కార్యాలయానికి చేరుకొని నామినేషన్ అందజేశారు. ఎన్నికల కోడ్ నేపథ్యంలో వంద మీటర్ల పరిధిలో సార్వజనికుల సంచారంపై నిషేధం ఉన్న నేపథ్యంలో కార్యకర్తలంతా ఎన్నికల అధికారి కార్యాలయానికి దూరంగానే తమ ర్యాలీని విరమించుకున్నారు. ఈ సందర్భంలో మంత్రి బి.శ్రీరాములు, మాజీ ఎంపీ జె.శాంత, సురేష్‌బాబు భార్య దీప, గుత్తిగనూరు విరుపాక్షప్ప, జిల్లా బీజేపీ అధ్యక్షుడు మురహరిగౌడ, కంప్లీ బీజేపీ నాయకుడు వీరేష్, జి.సుధాకర్, ఎర్రంగళి తిమ్మారెడ్డి, పి.బ్రహ్మయ్య, పంపాపతి, డా.వి.ఎల్.బాబు, విద్యాధర్ తదితరులు పాల్గొన్నారు.

## 17న గాలి లక్ష్మిఅరుణ నామినేషన్ దాఖలు


కేఆర్‌పీపీ అభ్యర్థి లక్ష్మిఅరుణ

**బళ్లారి, ఏప్రిల్15, ప్రభాతవార్త ;**

నగరక్షేత్రం కళ్యాణరాజ్య ప్రగతి పార్టీ అభ్యర్థిగా గాలి లక్ష్మిఅరుణ ఈనెల 17వ తేదీన సోమవారం తన నామినేషన్ పత్రాలను అందజేస్తున్నట్లు పార్టీ ప్రతినిధి సంజయ్‌బిటగేరి తెలిపారు. ఆరోజు ఉదయం పార్టీలోని కార్యకర్తలందరూ స్థానిక వీరన్నగౌడ కాలనీలోని పార్టీ కార్యాలయం నుంచి లక్ష్మిఅరుణ ఊరేగింపుగా శ్రీ కనకదుర్గమ్మ దేవస్థానానికి చేరుకుని ప్రత్యేక పూజలు చేసి, అనంతరం మహానగరపాలికె కార్యాలయానికి వెళ్లి నామినేషన్లు దాఖలు చేస్తారని తెలిపారు. మాజీ మంత్రి గాలి జనార్దన్‌రెడ్డి కేఆర్‌పీపీ పార్టీని పెట్టుకున్న విషయం విధితమే. బళ్లారిలో తాను పోటీ చేసేందుకు వీలు లేకపోవడంతో తన సతీమణి గాలి లక్ష్మిఅరుణ కేఆర్‌పీపీ బళ్లారి అభ్యర్థిగా బరిలో నిలబెట్టి తాను కొప్పళ జిల్లా గంగావతి నుంచి పోటీ చేస్తున్నారు. బళ్లారి, గంగావతి రెండు క్షేత్రాల్లో కచ్చితంగా గెలవాలనే లక్ష్యం పెట్టుకుని తన అనచరగణాన్ని మొత్తం బరిలోకి దింపి గాలి లక్ష్మిఅరుణ గెలుపుకు శతవిధాలా ప్రయత్నాలు ముమ్మరం చేశారు.

## బళ్లారి కాంగ్రెస్ అభ్యర్థిగా నారా భరత్‌రెడ్డి

### - మూడో జాబితా అభ్యర్థుల పేర్లను విడుదల చేసిన కాంగ్రెస్ అధిష్టానం - శిరుగుప్పకు బి.ఎం.నాగరాజు, హరపనహళ్లికి ఎన్.కొట్రేష్


బళ్లారి కాంగ్రెస్ అభ్యర్థిగా నారా భరత్‌రెడ్డి

**బళ్లారి, ఏప్రిల్15, ప్రభాతవార్త ;**

ఊహించినట్లుగానే నారా భరత్‌రెడ్డికి బళ్లారి సిటీ క్షేత్రం కాంగ్రెస్ టికెట్ లభించింది. శనివారంనాడు మధ్యాహ్నం ఢిల్లీలోని కాంగ్రెస్ అధిష్టానం మూడో అభ్యర్థుల జాబితాను ప్రకటించింది. 43 మంది అభ్యర్థుల పేర్లు కలిగిన మూడో జాబితాను విడుదల చేయగా, బళ్లారి సిటీ నుంచి నారా భరత్‌రెడ్డికి, శిరుగుప్ప క్షేత్రం నుంచి బి.యం.నాగరాజుకు, హరపనహళ్లి క్షేత్రం నుంచి కొట్రేష్‌కు అభ్యర్థులుగా ప్రకటించారు. నగరంలో నారాభరత్‌రెడ్డికి కాంగ్రెస్ అభ్యర్థిగా ప్రకటించడంతో నగరంలో పలుచోట్ల వివిధ సర్కిళ్లలో కాంగ్రెస్ కార్యకర్తలు, నారా భరత్‌రెడ్డి అభిమానులు బాణసంచా పేల్చి స్వీట్లు పంచుకొని సంబరాలు జరుపుకోవడం కనిపించింది. తమ యువనాయకుడు నారా భరత్‌రెడ్డి కాంగ్రెస్ అభ్యర్థిగా గెలవడం ఖాయమని, అందుకు ముందుగానే తాము సంతోష సంబరాలు జరుపుకుంటున్నామని అభిమానులు కొందరు మీడియాతో మాట్లాడడం కనిపించింది.

## బళ్లారి బీజేపీ అభ్యర్థిగా గాలి సోమశేఖర్‌రెడ్డి నామినేషన్ దాఖలు


బళ్లారి నగరపాలికె కార్యాలయంలో ఎన్నికల అధికారి రుద్రేష్‌కు నామినేషన్ పత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే గాలి సోమశేఖర్‌రెడ్డి

**బళ్లారి, ఏప్రిల్15, ప్రభాతవార్త ;**

బళ్లారి నగరక్షేత్రం నుంచి ఎమ్మెల్యే గాలి సోమశేఖర్‌రెడ్డి శనివారంనాడు బీజేపీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. జిల్లాలో ఇతర చోట్ల కూడా అనేకమంది నామినేషన్లు సమర్పించారు. కంప్లీలో వేలాది మంది మద్దతుదారులతో బీజేప అభ్యర్థి సురేష్‌బాబు ఊరేగింపుగా వెళ్లి నామినేషన్ పత్రాలు అందజేశారు. బళ్లారిలో నగర ప్రజల ఆరాధ్యదైవం కనకదుర్గమ్మకు పూజ చేసిన గాలి సోమశేఖర్‌రెడ్డి తన వేలాది మంది మద్దతుదారులు, పార్టీ కార్యకర్తలు, నాయకులతో పాదయాత్ర ద్వారా నగరపాలికె కార్యాలయానికి చేరుకుని ఎన్నికల అధికారి, పాలికె కమిషనర్ ఎం.ఎన్.రుద్రేష్‌కు నామినేషన్ పత్రాలను సమర్పించారు. సోమశేఖర్‌రెడ్డి బళ్లారి క్షేత్రం నుంచి బీజేపీ తరపున మూడోసారి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యేందుకు బరిలోకి దిగారు. నామినేషన్ దాఖలుకు ముందు బృహత్ కార్యకర్తల ర్యాలీలో పాల్గొన్న ఆయన శ్రీ కనకదుర్గమ్మ గుడి నుంచి అండర్ బ్రిడ్జి ద్వారా కాలినడకన మహానగరపాలికె కార్యాలయానికి చేరుకుని తన సతీమణితో కలిసి నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంలో మీడియా ప్రతినిధులు కేఆర్‌పీపీ మీ గెలుపుకు అడ్డంకిగా లేదా? అన్న ప్రశ్నకు ఇది ప్రజాప్రభుత్వం ఎవరు ఎవరిమీదనైనా ఎన్నికల్లో పోటీ చేయవచ్చు. రాజకీయాల్లో, ఎన్నికల్లో ఎవరి దారి వారిదే. మాకు తీర్పునిచ్చేది ఓటర్లే కదా నర్మగర్భంగా చెప్పారు. కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ డబుల్ ఇంజన్ ప్రభుత్వం ద్వారా బళ్లారి నగరంలో అనేక అభివృద్ధి పనులు చేసినట్లు తెలిపిన ఆయన, ప్రజలకు నేనేమి చేశానన్నది తెలుసునన్నారు. నగరంలో 12 వేల కుటుంబాలకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేసినట్లు, రోడ్ల విస్తరణాభివృద్ధి, తాగునీరు, క్రీడాస్టేడియం తదితర అభివృద్ధి కార్యాలెన్నో చేసినట్లు, ప్రజల విశ్వాసంతోనే ఈసారి ఎన్నికల్లో గెలిచి తీరుతానని ఎమ్మెల్యే చెప్పారు.

## వేరుశనగ వాము దగ్ధం.. రూ.4 లక్షలు నష్టం


అగ్నికి ఆహుతైన వేరుశనగ వాము

**కనగానపల్లి, ఏప్రిల్ 15 ప్రభాతవార్త :** మండల పరిధిలోని తగరకుంట గ్రామానికి చెందిన రైతు కొండ్రెడ్డి గోవింద్‌రెడ్డి చెందిన వేరుశనగ శనివారం రాత్రి 8 గంటల సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టడంతో వేరుశనగ కాయలు ఉన్న వాము దగ్ధమై నాలుగు లక్షల రూపాయలు నష్టం వాటిల్లింది. స్థానికుల వివరాలు మేరకు రైతు కొండ్రెడ్డి గోవిందరెడ్డి నాలుగు క్వింటాళ్లు వేరుశనగ విత్తనాలు విత్తి పంట సాగు చేశారు. రెండు రోజుల క్రితం పంటను తొలగించి వాము వేశాడు. రెండు రోజుల్లో కాయలను నూర్పిడి చేయాల్సి ఉండగా గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టడంతో వాము కాలి బూడిదైంది. కాలిపోతున్న వేరుశనగ వామును చూపి రైతు బోరున విలపించారు. నష్టపోయిన రైతుకు పరిహారం అందించి ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## వృద్దులకు అన్నదానం చేయడం ఎంతో సంతృప్తి ఉంది.. ఎస్ఐ సురేష్‌బాబు


వృద్దులకు అన్నదానం నిర్వహిస్తున్న ఎస్ఐ సురేష్‌బాబు

**మడకశిర టౌన్, ఏప్రిల్ 15 ప్రభాతవార్త :** వృద్దులకు అన్నదానం చేయడంలో సంతోషంతో పాటు ఎంతో సంతృప్తి కలదని ఎస్ఐ సురేష్‌బాబు తెలిపారు. ఈ సందర్భంగా శనివారం మండల పరిధిలోని శ్రీ వేంకటేశ్వర వృద్ధాశ్రమంలో పట్టణంలోని బాబా, మెకానిక్ దాదు వారి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని వారు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎస్ఐ సురేష్‌బాబు పాల్గొని, అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎస్సై సురేష్‌బాబు మాట్లాడుతూ.. సమాజములో ప్రతి ఒక్కరూ సేవాభావంతో ఉండాలని, తద్వారా మానవతా విలువలు పెరిగే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అగ్నిమాపక వారోత్సవాలు


ప్రజలకు డెమో చూపిస్తున్న ఫైర్ సిబ్బంది

**మడకశిర టౌన్, ఏప్రిల్ 15 ప్రభాతవార్త :** పట్టణంలో అగ్నిమాపక కేంద్రంలో శనివారం ఘనంగా వారోత్సవాలు నిర్వహించారు. అనంతరం వివరాల కరపత్రాలను విడుదల చేశారు. పట్టణంలోని వాల్మీకి సర్కిళ్లలో ప్రజలకు డెమో చూపిస్తూ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఫైర్ స్టేషన్ అధికారి సిఐ విజయ్‌కుమార్ మాట్లాడుతూ.. అగ్ని ప్రమాదాల పట్ల ప్రజలకు అవగాహన కల్గి ఉండాలని ఆయన పేర్కొన్నారు. వేసవిలో ఎక్కువగా అగ్ని ప్రమాదాలు జరుగుతాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రమాదాలు సంభవించినప్పుడు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలనేది డెమో నిర్వహించి చూపారు. కార్యక్రమంలో అగ్నిమాపక పాల్గొన్నారు.

## పట్టణంలో తెలుగు తమ్ముళ్ల సంబరాలు


టపాకాయలు పేల్చి సంబరాలు జరుపుకుంటున్న తెలుగు తమ్ముళ్లు

**మడకశిర టౌన్, ఏప్రిల్ 15 ప్రభాత వార్త :** నియోజకవర్గం కోఆర్డినేటర్‌గా రాష్ట్ర తెలుగుదేశం పార్టీ, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిను తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు నియమించడంతో రాష్ట్ర అధ్యక్షులు అచ్చంనాయుడు ఆదేశాల మేరకు జిల్లా అ ధ్యక్షులు పార్థసారధి ఆధ్వర్యంలో మడకశిర నియోజకవర్గకోఆర్డినేటర్‌గానియమితులైన మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామికి తెలుగు తమ్ముళ్లు శుభాకాంక్షలు తెలుపుతూ మడకశిర పట్టణంలో తెలుగు తమ్ముళ్లు ఎన్టీఆర్ సర్కిల్, అంబేద్కర్‌సర్కిల్, వాల్మీకి సర్కిళ్లలో టపాకాయలు పేల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సంబరాల్లో సత్యసాయి జిల్లా మైనార్టీ అధ్యక్షులు భక్తర్, కౌన్సిలర్ రాజా, ఉమాశంకర్, కార్యదర్శి పుల్లయ్య చౌదరి, తెలుగు యువత నాయకులు తిమ్మరాజు, మాజీ వైస్‌చైర్మన్ నాగరాజు, మాజీ కౌన్సిలర్ ఫయాజ్, రహంతుల్లా, వైజాక్ రమేష్ వెంకట్‌రాజు, మార్కెట్‌బాబు, మాజీ డీలర్లు చంద్ర, సోమశేఖర్, రవి, రాజు, శివ, బుల్లెట్ శంకర్ పాల్గొన్నారు.

## సిఎం పర్యటనకు పటిష్ట భద్రత

### - విమానాశ్రయాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే, కలెక్టర్, ఎస్పి


సత్యసాయి విమానాశ్రయంలో భద్రతా ఏర్పాట్లు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే, కలెక్టర్, ఎస్పి తదితరులు

**పుట్టపర్తి, ఏప్రిల్ 15, ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి ఈ నెల 17వ తేదిన అనంతపురం జిల్లా నార్పలలో జరిగే కార్యక్రమానికి విచ్చేస్తున్న సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి, కలెక్టర్ పి.అరుణ్‌బాబు, ఎస్పి ఎస్.వి.మాధవ రెడ్డిలు జిల్లా అధికారులతో కలసి శ్రీసత్యసాయి విమానాశ్రయాన్ని శనివారం పరిశీలించారు. ముఖ్యమంత్రి రాకపోకల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పర్యటన విజయవంతం అయ్యేలా చూడాల్సిన బాధ్యత తమందరిపై ఉందని ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ నెల 17న ముఖ్యమంత్రి ప్రత్యేక విమానంలో శ్రీసత్యసాయి విమానాశ్రయానికి చేరుకొని, అక్కడి నుండి ప్రత్యేక హెలీ కాప్టర్ ద్వారా నార్పలకు వెళ్ళి కార్యక్రమం అనంతరం తిరిగి సత్యసాయి విమానాశ్రయం చేరుకొని అదే విమానంలో విజయవాడకు తిరుగు ప్రయాణమౌతారని అధికారులు తెలియజేస్తున్నారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ టి.ఎస్.చేతన్, ఆర్‌డిఓ భాగ్యరేఖ, ఎఎస్‌పి రామకృష్ణప్రసాద్, డిఎస్‌పి యశ్వంత్, వినాశ్రయ అధికారులు పాల్గొన్నారు.

## స్పెషల్‌బ్రాంచ్ సేవలు కీలకమైనవి

### -నిరంతరం విధుల్లో అప్రమత్తంగా ఉండండి

### -జిల్లా ఎస్పి ఎస్.వి.మాధవ రెడ్డి

**పుట్టపర్తి, ఏప్రిల్ 15, ప్రభాతవార్త :** సున్నితమైన సమాచార సేకరణలో స్పెషల్ బ్రాంచ్ సేవలు ఎంతో కీలకమైనవని శ్రీసత్యసాయి జిల్లా ఎస్పి ఎస్.వి.మాధవ రెడ్డి పేర్కొన్నారు. శనివారం జిల్లా పోలీస్ కార్యాలయం నందు కాన్ఫరెన్స్ హాలునందు జిఆల్ల పోలీస్ స్పెషల్ బ్రాంచ్ సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ, సమాజంలో జరిగబోయే నేరాలు, అసాంఘిక కార్యకలాపాలు దుర్ఘటనలను ముందస్తుగా పసిగట్టే సామర్థ్యం, చతురత స్పెషల్ బ్రాంచ్ పోలీసులకే ఉంటుందన్నారు. పోలీస్ వ్యవస్థను ప్రభుత్వాన్ని ముందస్తుగా అప్రమత్తం చేయడంలో మీ పాత్ర ప్రధాన మైనదని, నింతరం విధులు నిర్వర్తిస్తూ ఆయా ప్రాంతాల్లో సంచరిస్తూ ప్రజానికంతో మమేకమై ముందస్తు భద్రతా చర్యలు కారణభూతులు కావాలన్నారు. ఇటువంటి తరుణంలో అజాగ్రత్తగా లోపాయి కారిగా వ్యవహరిస్తే అటువంటి వారిపై చర్యలు తప్పవన్నారు. రానున్న సంవత్సరం ఎన్నికలు జరగనున్న వేళ మరింత కీలకంగా స్పెషల్ బ్రాంచ్ పోలీసులు వ్యవహరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్పితో పాటు ఎస్‌బి డిఎస్‌పి ఉమామహేశ్వర్ రెడ్డి, సిఐ రవీంద్రారెడ్డి, ఆ శాఖ ఎస్ఐలు పాల్గొన్నారు.

03ATP15_03ATP15.qxd 15-04-2023 PM 10:42 Page 1



# అధికారుల మీద దౌర్జన్యం చేసిన బిజెపి నాయకులను అరెస్టు చేయాలి

## - సిపిఎం నేతలు డిమాండ్

అనంతపురం అర్బన్, ఏప్రిల్ 15 ప్రభాతవార్త

అనంతపురం నగరం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ అధికారిని కొంత మంది బిజెపి నాయకులు దౌర్జన్యం చేసి, భయభ్రాంతులకు గురి చేసే విధంగా మాట్లాడి బట్టలు ఊడదీసి తంతామని బూతులు తిట్టడాన్ని సిపిఎం పార్టీ తీవ్రంగా ఖండిస్తోందని నేతలు పేర్కొన్నారు. శనివారం సిపిఎం పార్టీ ఒక టవ నగర కమిటీ ఆధ్వర్యంలో సిపిఎం కార్యాలయంలో విలేకరుల సమావేశంలో సిపిఎం పార్టీ 1వ నగర కార్యదర్శి రామిరెడ్డి మాట్లాడుతూ.. సుప్రీం కోర్టు నిబంధనల ప్రకారం ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నిషేదించి పర్యావరణాన్ని కాపాడాలని కోర్టు తీర్పు చెప్పడంతో కేంద్రంలో ఉన్నటువంటి బిజెపి ప్రభుత్వం రాష్ట్రాలపైన ఒత్తిడి తీసుకొచ్చి ప్లాస్టిక్‌ను నిషేధించాలని చెప్పడంతో అనంతపురం నగరంలో ఉన్న మున్సిపల్ అధికారులు ప్లాస్టిక్‌లో కవర్లను అమ్ముతున్న షాపులపైన దాడి చేసి ఫైన్ వేయడం జరిగింది. గతంలో ఈ షాప్ యజమానులకు సమయం ఇచ్చి ఉన్న స్టాకును అమ్ముకో వాల్సిందిగా ఆ తర్వాత కొత్త స్టాకులు తీసుకురావద్దని చెప్పిన షాప్ యజ మానులు టన్నుల కొద్ది ప్లాస్టిక్ కవర్లను షాపులలో పెట్టుకొని అమ్ముతుండడంతో పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, మున్సిపల్ అధికారులు, పోలీసుల సహాయంతో నగరంలో ప్లాస్టిక్ కవర్లు విక్రయించే షాపులపై దాడి చేసి వారికి పెనాల్టీ విధించడం తెలి సిందే. నగరంలో ఉన్న బిజెపి నాయకులు ఒక వర్గాన్ని రెచ్చ గొట్టే విధంగా మాట్లాడడం తగదని చెప్పారు. ఇప్పటికే దేశంలో మతాలను రెచ్చగొట్టి తమ పబ్బం గడుపుకునే బిజెపి ప్రశాంతంగా ఉన్నటువంటి అనంతపురం నగరంలో కూడా ఆ విధంగా ప్రజల మధ్య ఐక్యతను దెబ్బతీసే విధంగా బిజెపి చేసినటు వంటి ప్రయత్నాలను ప్రజలు గుర్తించాలని కోరారు. కానీ కేంద్రంలో ఉన్న బిజెపి వారు ఒక మాట నగరంలో ఉన్నటువంటి వారు ఇంకొక మాట చెబుతూ అధికారులను దౌర్జ న్యం చేయడం తగదన్నారు. భవిష్యత్తులో అధికారులపై దాడులు చేస్తే సీపీ ఎం పార్టీ ఆధ్వర్యంలో ఎదుర్కొంటామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ నగర నాయకులు వలీ, మసూద్, వెంకటేష్, నరసింహారెడ్డి, శ్రీనివాసులు, పుల్లన్న, ఎర్రిస్వామి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సిపిఎం పార్టీ నేతలు

# కామారుపల్లి పంచాయితీని అభివృద్ధి బాటలో నడిపిస్తున్నాం

## - గ్రామ సభలో సర్పంచ్ మూలి లక్ష్మికళ లోకనాథ్‌రెడ్డి,కార్యదర్శి మల్లికార్జునరెడ్డి

అనంతపురం రూరల్,ఏప్రిల్15ప్రభాతవార్త:

అనంత రూరల్ మండలం కామారుపల్లి పంచాయితీని అభివృద్ధి బాటలో నడిపిస్తున్నామని గ్రామ సర్పంచ్ మూలి లక్ష్మికళ లోకనాథ్‌రెడ్డి, కార్యదర్శి మల్లికార్జునరెడ్డి ,ఎంపిటిసి వై.రజిత రామకృష్ణారెడ్డి తెలిపారు.అనంత రూరల్ మండలం కామారుపల్లి గ్రామ పంచాయితీలో శనివారం సర్పంచ్ మూలి లక్ష్మికళ లోక్‌నాథ్‌రెడ్డి అధ్యక్షతన పంచాయితీ కార్యదర్శి మల్లికార్జునరెడ్డి గ్రామ సభ నిర్వహించారు.ముందుగా బాబాసాహెబ్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపట్టానికి పూల మాలవేసి ఘనంగా నివాళ్ళర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రె డ్డి సహకారంతో కోటీ వ్యయంతో గ్రామ పంచాయితీని అభివృద్ధి బాటలో నడిపించడం జరుగుతుందన్నారు. అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి సంక్షేమ పథకాలు ప్రజలకు తెలీయజేసి వాటిని ప్రజ లందరికి అందించడమే వాలం టర్లీ ,సచివాలయ ఉద్యోగుల ముఖ్య కర్తవ్యమన్నారు. వాలంటర్లీ అందరు వారికి కేటాయించిన ఇళ్లకు వెళ్ళి ప్రజల సమస్యలను తెలుసుకుని వారి సమస్యలను సచివాలయ సిబ్బందికి, మండల అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరానికి కృషి చేయాలన్నారు.ఈ వ్యవస్థ దేశంలో ఎక్కడ లేదని వీటి ద్వారా ప్రజల సమస్యలు 90 శాతం ఎప్పటికి అప్పుడు పరిష్కరం కావడంతో పాటు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందజేయడం జరుగుతుందన్నారు. కావున ప్రజలకు ప్రభుత్వానికి వారధులు వలంట ర్లీలేన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు,వార్డు సభ్యులు, సచివాలయ సిబ్బంది,వలంటర్లీ తదితరులు పాల్గొన్నారు.



గ్రామ సభనిర్వహిస్తున్న సర్పంచ్ మూలి లక్ష్మికళ లోకనాథ్‌రెడ్డి,కార్యదర్శి మల్లికార్జునరెడ్డి.

# క్రాప్ బుకింగ్ పై క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించండి.ఎంపీపీ సునీత

బుక్కరాయసముద్రం ఏప్రిల్ 15 ప్రబాతవార్త

వచ్చే ఖరీఫ్ సీజన్‌లో క్రాప్ బుకింగ్ పై క్షేత్ర స్థాయిలో అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎంపీపీ సునీత పేర్కొన్నారు.శనివారం బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని వ్యవసాయశాఖ కార్యలయంలో వ్యవసాయ మండలి సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశానికి వ్యవసాయ సలహామండలి చైర్మన్ పెద్దకొండయ్య అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగ వారు మాట్లడుతు క్రాఫ్ బుకింగ్ పై రైతులకు సామాజిక మాధ్యమాల ద్వారా తెలియజేయాలని ఏ ఒక్క రైతు యొక్క పంటను నమోదు చెయ్యకుండ వదిలి పెట్టరాదన్నారు.అడంగల్‌లో ఉన్న ప్రతిరైతు కు ఫోన్‌చేసి ఏమి పంట వేశారో కనక్కోని నమోదు చెయ్యాలన్నారు. అనంత రం జడ్పిటీసీ నీలం భాస్కర్ మాట్లడుతు వేసవిలో రైతుల యొక్క మట్టి నమూనాలను ప్రయోగ శాలకు పంపి వాటి యెక్క ఫలితాలను రైతులకు తెలియజేసి వాటికి అనుగుణంగ ఎరువులను వాడేవిదంగ రైతులకు అవగాహ న కల్పించాలని రైతుభరోసా కేంద్రం ఇన్‌చార్జులను ఆదేసిం చారు.మండల స్పెషల్ ఆపీసర్ మాట్లడుతు మే నెల నుండి రైతులకు కావలసిన ఎరువులు ఆర్‌బికె లో అందుబాటులో ఉంటాయన్నారు.జిల్లా వనరుల కేంద్రం వ్యవసా యాదికారి మాట్లడుతు మట్టినమూనాల సేకరణ పై ఆర్‌బికెల ఇన్‌చార్జులకు ప్రయోగాత్మకంగ వివరించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయశాఖ అదికారి శ్యామ్‌సుందర్‌రెడ్డి,ఉద్యాన అదికారి శైలజ,హరిత,సర్పంచు పార్వతి,వైస్ ఎంపీపీ సాకే లక్ష్మినారాయణ,బుల్లే నారాయణస్వామి, రాము, రుషింగప్ప,రైతులు తదితిరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యకరమైన పంటను పెంటచమే భూసార పరీక్షల లక్ష్యం

## - మండల వ్యవసాయ అధికారిణి లీనా వసుంధర

పామిడి, ఏప్రిల్ 15 ప్రభాతవార్త

రైతుల్లో అవగాహణ పెంపొందిస్తూ ఆరోగ్యకరమైన పంటను పెంటచమే భూసార పరీక్షల లక్ష్యమని మండల వ్యవసాయ అధికారిణి లీనా వసుంధం పేర్కొన్నారు. పట్టణంలోని రైతు భరోసా కేంద్రం నందు శనివారం మండల వ్యవసాయ అధికారిణి లీనా వసుంధర మట్టి నామూనా సేకరణ, భూసార పరీక్షలపై వ్యవసాయ సిబ్బందికి అవగాహణ కార్యమాన్ని నిర్వహించారు. పొలాల్లో మట్టి నమూనా సేకరణ, భూసార పరీక్షలను చేయటం కారణంగా అక్కడి భూమి సారాన్ని గుర్తించి ఏయే పంటలు సాగు చేయాలి, ఎలాంటి ఎరువులు వాడాలి తద్వార సాగు చేసిన పంటల్లో ఎంతమేర దిగుబడులు సాధించవచ్చో రైతులకు సూచించవచ్చని తెలిపారు. రైతుల పొలాలను నుండి సేకరించిన మట్టి నమూనాలను వివిధ భౌతిక రసాయనిక పరీక్షల ద్వార లభ్యపోషక పధార్థాల పరిమానంను బేరీజు వేసి అధిక దిగుబడులను సాధించుటకు వినియోగించవలసిన ఎరువులను వివిధ పంటలను బట్టి సిఫారసు చేయటంపై వివరంగా తెలియజేశారు. అనంతరం ఒక రైతు పొలం నుండి మట్టి నమూనాను సేకరించారు. ఏఈఓలు శ్రీనివాస్, శివరాజ్, అనంతపురం డిఆర్‌సి కార్యాలయ అధికారి శంకర్‌లాల్, రైతులు ప్రభాకర్‌రెడ్డి, మహమ్మద్ ఖాన్, కుళ్ళాయప్ప, శ్రీకాంత్, వెంకటరెడ్డి, పర మేశ్వరప్ప తదితరులు పాల్గొన్నారు.



రైతు పొలం నుండి మట్టి నమూనాను సేకరిస్తున్న దృశ్యం.

# రాయలసీమలో రాజధాని హై కోర్టు తక్షణం ఏర్పాటు చేయాలి

అనంతపురం, ఏప్రిల్ 15 ప్రభాతవార్త

రాయలసీమలో రాజధాని హైకోర్టు తక్షణం ఏర్పాటు చేయాలని రాయ లసీమ విమోచన సమితి ఆధ్వర్యంలో అనంతపురం పట్టణంలోని కార్యాలయంలో సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా రాయలసీమ విమోచన సమితి అధ్యక్షులు వై.రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ.. న్యాయమైన డిమాండ్లను అమ లు చేసి రాయలసీమని అభివృద్ధి పరచాలన్నారు. రాష్టట ప్రభుత్వం 2020 జనవరి నెలలో అసెంబ్లీ సాక్షిగా ఆమోదించిన మూడు రాజధానుల చట్టం నిర్ణయాన్ని తక్షణం అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాయ లసీమ విమోచన సమితి నాయకులు రాజశేఖర్‌రెడ్డి, కాసిరావు, జ్ఞానేశ్వ ర్‌రెడ్డి, కోటేశ్వర్‌రావు, గురుశంకర్, సీతారాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న విమోచన సమితి నేతలు

# వైసీపీ ప్రభుత్వానికి బుద్ది చెబుదాం

## - 19, 46వ డివిజన్‌లో ఇదేమి ఖర్మ రాష్టానికి కార్యక్రమం పాల్గొన్న టీడీపీ శ్రేణులు

అనంతపురం అర్బన్, ఏప్రిల్ 15 ప్రభాతవార్త

విపరీతంగా ధరలను పెంచి వైసీపీ ప్రభుత్వం పేద ప్రజల నడ్డి విరుస్తోం దని బుద్ది చెబుదామని టిడిపి శ్రేణులు పేర్కొన్నారు. శనివారం అనంతపురం మాజీ శాసన సభ్యులు వైకుంఠం ప్రభాకర్ చౌదరి ఆదేశాల మేరకు ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం 19, 46వ డివిజన్లలో ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ వైఫల్యాలను వివరిస్తూ కరపత్రాలను అందించారు. ఈ సందర్భంగా టీడీపీ శ్రేణులు మాట్లాడుతూ.. నగరంలో మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్ చౌదరి చేసిన అభివృద్ధి మాత్రమే ఉందని, వైసీపీ ప్రభుత్వం నాలుగు సంవత్సరాల కాలంలో అభివృద్ధి ఎక్కడైనా కనిపిస్తోందా అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్దయర్శి దేవళ్ల మురళీ, టిడిపి నగర అధ్యక్షులు మారుతి కుమార్‌గౌడ్, ఉపాధ్యక్షులు డిష్ నాగరాజు, అధికార ప్రతినిధులు సరిపూటి రమణ, నారాయణస్వామి యాదవ్, తెలుగు మహిళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.స్వప్న, నగర మహిళ అధ్యక్షురాలు విజయశ్రీరెడ్డి, కృష్ణవేణి, వసుధర, వరలక్ష్మి, కాంతాదేవి, గోపాల్‌గౌడ్, కార్యవర్గ నాయకులు, అను బంధ సంఘాల నాయకులు, మాజీ కార్పోరేటరుల , కార్యకర్తలు పాల్గొన్నారు.



కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న టీడీపీ నాయకులు

# నేడు లలితకళాపరిషత్‌లో తెలుగురంగస్థలం దినోత్సవం వేడుకలు

అనంతపురం ఓల్డ్‌టౌన్, ఏప్రిల్ 15 ప్రభాతవార్త

తెలుగురంగస్థలం దినోత్సవం వేడుకలు నగరంలోని లలితకళాపరిషత్ ప్రాంగణంలో ఆదివారం ఉదయం 10 గంటలకు నిర్వహిస్తున్నట్లు పరిషత్ కార్యదర్శి పద్మజ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వేడుకలకు నాటక అకాడమీ చైర్మన్ రాగే హరిత ముఖ్యఅతిథిగా హాజరవుతారని కావునా జిల్లాలోని రంగస్థలం కళాకారులు పెద్దఎత్తున హాజరు కావాలని కోరారు.

# నేడు ఐదో తరగతి ప్రవేశ పరీక్ష

అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 15 ప్రభాతవార్త

మహాత్మాజ్యోతిబాపూలే ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల పాఠశాలలో 5వ తరగతి ప్రవేశ పరీక్ష ఈ నెల 16న ఉదయం 10 నుంచి 12 గంటల వరకు జరుగునట్లు అనంతపురం జిల్లా బిసి గురుకుల పాఠశాల కన్వీనర్/ప్రిన్సిపాల్ పీఎంకె.సంగీతకుమారి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున విద్యార్థుల తల్లిదండ్రులు గమనించవలసిన విషయం ఏమనగా మీ పిల్లలతో ఎగ్జామ్ సెంటర్‌కు అరగంట ముందే చేరుకోవాలి, వెబ్‌సైట్‌లో హాల్ టికెట్స్ డౌన్‌లోడ్ చేసుకోవాలి, హాల్ టికెట్‌తో పాటు ఎగ్జామ్ పాడ్, బ్లూ లేక బ్లాక్ బాల్ పెన్ను తీసుకుని రావాలి, దీనితోపాటు ఆధార్ కార్డు తీసుకుని రావాలెనని, విద్యార్థుల తల్లిదండ్రులను కోరారు. అనంతపురం జిల్లాలో 10 సెంటర్స్‌లో పరీక్ష నిర్వహించబడును. 2203 మంది విద్యార్థులు ప్రవేశ పరీక్షకు హాజరవుతారని తెలిపారు. ఏదైనా సందేహం కలిగినచో 9000861117కు సంప్రదించాలని కోరారు.

### 10 మైనర్ మీడియా ఉర్దు మీడియం స్పాట్ వాల్యూషన్‌కు 24 నుంచి విధులకు హాజరు అగుటకు అనుమతి ఇవ్వాలి - రూట నేతలు

అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 15 ప్రభాతవార్త

ఈ నెల 19వ తేది నుంచి 10వ తరగతి స్పాట్ వ్యాల్యూషన్ జరుగుతుందని ప్రభుత్వం, పాఠశాల విద్యాశాఖ ప్రకటించింది. కానీ పవిత్ర రంజాన్ నెల చివరి శుక్రవారం 21న, 22న కానీ, 23న కానీ రంజాన్ పండుగ జరుగుతున్నందున మైనర్ మీడియా ఉర్దూ మీడియం స్పాట్ వాల్యూషన్‌కు 24 నుంచి విధులకు హాజరగుటకు ఉర్దూ మీడియం ఉపాధ్యాయులకు అనుమతిని ఇవ్వాలని రాష్ట్ర ఉర్దూ టీచర్స్ అసోషియేషన్, (రూట) రాష్ట్ర అధ్యక్షులు లయన్ ఇమామ్ బాషా, ప్రధాన కార్యదర్శి సయ్యద్ ఇక్బాల్, వర్కింగ్ ప్రెసిడెంట్ కె.ఫైరో అహ్మద్, ఆర్థిక కార్యదర్శి పిఎస్‌జి అసదుల్లా ఒక సంయుక్త ప్రకటనలో రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. మైనర్ మీడియా మూల్యాంకన పేపర్లు చాలా తక్కువ సంఖ్యలో ఉంటాయని త్వరలో మూల్యాంకనం పూర్తి అయిపోతుందని వివరించారు. రాష్ట్ర పాఠశాల కమిష నర్ ఎస్.సురేష్‌కుమార్, రాష్ట్ర పరీక్షల విభాగం డైరెక్టర్ డి.దేవానందరెడ్డి ఈ విషయాన్ని పరిశీలించాలని వారు విజ్ఞప్తి చేశారు.

# ఐదో తరగతి ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 15 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ గిరిజన గురుకుల పాఠశాల (బాలురు) గొల్లలదొడ్డి (సేనాగడ్), గుత్తి (మండలం) అనంతపురం జిల్లా పాఠశాలలో 2023-24 విద్యా సంవత్సరంకు నూతన ప్రవేశం కోసం 5వ తరగతికి 80 సీట్లు ఖాళీలు ఉన్నవి, అడ్మిషన్ కావాల్సిన బాలురు వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖా స్తులు తీసుకోవాలని అనంతపురం జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి అన్న దొరై వనివారం ఒక ప్రకటనలో తెలిపారు. (ఎస్‌టి-78శాతం, ఎస్సీ 12శా తం, బిసి-5శాతం, ఓసి 2శాతం, ఎఈక్యూ 3 శాతం. కావున ఈ అవకాశం వినియోగించుకోవాల్సినదిగా గిరిజన ప్రజలకు తెలియజేస్తున్నట్లు అధికారులు ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. ఇత వివరాలకు 9542655088, 9346254720, 6305567352కు సంప్రదించాలని అందులో పేర్కొన్నారు.

# అమ్మాయి అదృశ్యం - ఎస్ఐ శ్రీనివాసులు

శింగనమల, ఏప్రిల్ 15 ప్రభాతవార్త

మండల పరిధిలోని ఆనందరావు పేట గ్రామానికి చెందిన ఆంజినేయులు కుమార్తె పుట్లూరు సుప్రియ అదృశ్యమైనట్లు శింగనమల ఎస్ఐ శ్రీనివాసులు తెలిపారు. శనివారం ఆయన పత్రికా ప్రకటన విడుదల చేస్తూ, ఈ నెల 14వ తేది గ్రామంలోని అమ్మాయి ఇంటి నుంచి బయటికి వెళ్లి తిరిగి రాలేదని, ఈ అమ్మాయి ఆచూకీ తెలిపిన వారు ఈ క్రింది నెంబర్లకు సిఐ అస్రార్ బాషా 9346010558, ఎస్ఐ శ్రీనివాసులు 9346010580 సమాచారం అందించాలన్నారు.



సుప్రియ (ఫైల్‌ఫోటో)

# గౌతమబుద్ధ జాతీయ శాంతి పురస్కారాన్ని అందుకున్న విజయసాయికుమార్

అనంతపురం ఓల్డ్‌టౌన్, ఏప్రిల్ 15 ప్రభాతవార్త

గౌతమబుద్దుని జయంతిని పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్రం ఖమ్మం జిల్లా, ఆంధ్రప్రదేశ్‌లో రాజమహేంద్రవరంలను కేంద్రంగా పనిచేస్తున్న డ్రీమ్ ఫౌండేషన్ వారు గౌతమబుద్దుని జయంతిని పురస్కరించుకుని విజయవాడ ఐలాపురం హోటల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నగరానికి చెందిన సాయిట్రస్ట్ అధ్యక్షులు విజయసాయికుమార్ గౌతమబుద్ధ జాతీయ శాంతి పుర స్కారాన్ని 2023 అవార్డును ఆంధ్రప్రదేశ్ ప్రెస్ అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు, ఏపి ప్రెస్ అకాడమి కార్యదర్శి బాలగంగాధర్‌తిలక్, కార్యదర్శి ఏపి ప్రెస్ అకాడమీ డాక్టర్ బిఆర్ సుషీల్‌కుమార్, సంరక్ష సొసైటీ, గౌతంస్వామి, రాష్ట్ర తెలుగుభాష సమితి అధ్యక్షులు మేదర సురేష్‌కుమార్, చైర్మన్ డ్రీం ఫౌండేషన్, కత్తిమండల ప్రతాప్, చైర్మన్ అంతర్జాతీయ శ్రీశ్రీ కళావేదిక, తదితరుల చేతుల మీదుగా అందుకున్నారు. 30 సంవత్సరాలుగా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రతి నిత్యం వందలాది మందికి ఆకలి తీరుస్తూ వైద్య శిబిరాలు ద్వారా గుండె ఆపరేషన్ల ద్వారా ఎంతో మంది ప్రాణాలను నిలబెడుతూ ఏ విద్యార్థి కూడా పేదరికంతో విద్య ఆపకూడదనే సంకల్పంతో ఎంతో మందికి విద్యాదానం చేస్తూ ఉపాధి అవకాశాలు కల్పిస్తూ వారికి వారి కుటుంబాలకు ఆసరాగా వుంటూ ఏ వ్యక్తి కూడా అనాథగా చని పోకూడదనే సత్స ంకల్పంతో ప్రతి నిత్యం ఎంతో మంది అనాథలు, అభా గ్యులకు సేవలందిస్తున్నందుకు ఈ అవార్డును అందచేశారు.



గౌతమబుద్ధ జాతీయ పురస్కారాన్ని అందుకుంటున్న విజయసాయికుమార్

# ముస్లిం కుటుంబాలకు నిత్యావసరసరుకులు పంపిణీ

అనంతపురం ఓల్డ్‌టౌన్, ఏప్రిల్ 15 ప్రభాతవార్త

నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్ పుట్టినిల్లు ఆశ్రమం ఆధ్వర్యంలో ట్రస్ట్ చైర్‌పర్సన్ డాక్టర్ ఎస్.నిర్మలమురళి పేద ముస్లిం కుటుంబాలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. శని వారం ఆదర్శనగర్‌లోని పుట్టి నిల్లు ఆశ్రమంలో రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని 15 కుటుం బాలకు 15 వేల రూపాయల విలువైన నిత్యావసరసరుకులు అందచేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విదు యుత్‌శాఖ విశ్రాంత ఉద్యోగుల రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ నబీరసూల్ సౌజన్యం తో ముస్లిం కుటుంబాలకు సరుకులను అందించామన్నారు. ప్రతి ముస్లిం రంజాన్ పండుగను సంతోషంగా జరుపు కోవాలని కోరారు. అలాగే పేద ముస్లింలకు ప్రతి ఒక్కరు సహాయం చేయా లని తెలిపారు. రంజాన్ మాసంలో సహాయం చేస్తే ఎంతో పుణ్యఫలం సిద్ధిస్తుందన్నారు. అందరికీ రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు శ్రీకిష్టప్ప, కరిష్మా, అఖిల, కీర్తన, భాను, ససీమా, తదితరులు పాల్గొన్నారు.



సరుకులు అందచేస్తున్న సురభి చారి టబుల్ ట్రస్ట్ అధ్యక్షులు నిర్మల మురళి

# సబ్సిడిపై తార్పాలిన్ పట్టలు పంపిణీ

## - మండల వ్యవసాయ అధికారి చిన్నమ్మ



రైతులతో మాట్లాడుతున్న ఏఓ చిన్నమ్మ



తార్పాలిన్ పట్టలు పంపిణీ చేస్తున్న ఏఓ చిన్నమ్మ

శింగనమల, ఏప్రిల్ 15 ప్రభాతవార్త

మండల పరిధిలోని సలకం చెరువు రైతు భరోసా కేంద్రంలో శనివారం రైతులకు గ్రామ సర్పంచు ఆదినారాయణరెడ్డి ఆధ్వర్యంలో ఆహార భద్రత పథకం కింద 50 శాతం సబ్సిడిపై టార్పాలిన్ పట్టలు పంపిణీ చేస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి చిన్నమ్మ పేర్కొన్నారు. ప్రతి రైతు తమ పొలంలోని భూసార పరీక్ష చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గాండ్ల కార్పోరేషన్ డైరెక్టర్ నరసయ్య, ఆర్‌బికె సిబ్బంది రాజారెడ్డి, రాజేశ్వరి, జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# చలివేంద్రం ఏర్పాటు

అనంతపురం ఓల్డ్‌టౌన్, ఏప్రిల్ 15 ప్రభాతవార్త

రాయలసీమ బలిజ మహా సంఘం ఆధ్వర్యంలో శనివారం ఇండియన్ బ్యాంకు ఎదురుగా (రైల్వేస్టేషన్ సర్కిల్‌లో) ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని మూడవ పట్టణ సిఐ కత్తి శ్రీనివాసులు చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ఎండ తీవ్రత అధికంగా వున్న తరుణంలో చలివేంద్రాల ఆవశ్యకత అధికంగా వుందని గుర్తించి రాయలసీమ బలిజ మహాసంఘం చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడానికి ముందుకు రావడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్ర మంలో రాయలసీమ బలిజ మహాసంఘం అధ్యక్షులు పాముురాయ్ వెంకటే శ్వర్లు, ప్రధాన కార్యదర్శి పున్నం విజయభాస్కర్, ట్రెజరర్ కోనేటి సాయి ప్రసాద్, సలహాదారులు చలపతి, సురేష్, గౌరవాధ్యక్షులు వెంకటరాముడు, యూత్ అధ్యక్షులు రమేష్, ఉపాధ్యక్షులు వెంకటసాయిప్రసాద్, కార్యవర్గ సభ్యులు ప్రభాకర్, నాగభూషణం, చంద్రశేఖర్, గుమ్మేపల్లి కృష్ణమూర్తి, గంటా సతీష్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న త్రీ టౌన్ సిఐ కత్తి శ్రీనివాసులు, బలిజసంఘం సభ్యులు

# బలిజ సంఘం ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు

శింగనమల, ఏప్రిల్ 15 ప్రభాతవార్త

రాయలసీమ బలిజ సంఘం జిల్లా అధ్యక్షులు పాముురాయి వెంకటేషులు గౌరవాధ్యక్షులు బళ్లారి వెంకటరాముడు ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని రైల్వే స్టేషన్ సమీపాన ఏర్పాటు చేసిన చలివేంద్రంను త్రీ టౌన్ సిఐ శ్రీనివాసులు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ.. రాయలసీమ బలిజ సంఘం ఆధ్వర ంయలో చలివేంద్ర ఏర్పాటు చేయడం హర్షనీయమని ఇలాంటి కార్యక్రమాలు మున్ము ందు కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు జిల్లా బలిజ సంఘం ఉపాధ్యక్షులు దేగల కృష్ణమూర్తి, గుర్రం నాగభూషణ, పావురాల శేఖర్, కోనేటి ప్రసాద్, యూత్ అధ్యక్షులు రమేష్ తదితరులు పాల్గొన్నారు.




చలివేంద్ర ప్రారంభిస్తున్న సిఐ శ్రీనివాసులు

# కానిస్టేబుల్ మసూద్ పీరా ఔదార్యం

## - రంజాన్ ఉపవాసం ఉన్న ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు

శింగనమల, ఏప్రిల్ 15 ప్రభాతవార్త

మండల కేంద్రంలో కానిస్టేబుల్‌గా పని చేస్తున్న ఇల్లూరు మసూద్ పీరా రంజాన్ ఉపవాసం ఉన్న ముస్లిం సోదరులకు ఇఫ్తారు విందు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన 65వేల రూపాయలతో నమాజుకు వచ్చిన ముస్లిం సోదరులకు కార్పెట్, టోపీలు, అన్నదానం నిర్వహి ంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రంజాన్ మాసంలో ఉపవాసం ఉన్న వారికి తనవంతు సాయంగా ఇఫ్తారు విందు ఇచ్చినట్లు ఆయన పేర్కొన్నారు.



కానిస్టేబుల్ మసూద్ పీరా

# టైరు పేలి బస్సు గద్దం

## - ప్రయాణికులు అందరూ క్షేమం



దగ్ధం అవుతున్న ప్రైవేట్ బస్సు



పూర్తిగా కాలిన బస్సు

శింగనమల, ఏప్రిల్ 15 ప్రభాతవార్త

మండల పరిధిలోని శింగనమల మరువకొమ్మ సమీపంలో శనివారం తెల్లవారు జామున ఒక ప్రైవేట్ బస్సు టైరు పేలి పూర్తిగా దగ్ధమైంది. ప్రయాణికుల తెలిపిన వివరాల మేరకు.. బెంగుళూరు నుంచి బనగానపల్లికి వెళ్తుండగా శింగనమల పరిధిలో తాడిపత్రి ప్రదాన రహదారిపై అకస్మాత్తుగా టైరు అంటుకోవడంతో బస్సు డ్రైవర్ గమనించి తెల్లవారు జామున 3:45 సమయంలో బస్సులో ఉన్న 29 మంది ప్రయాణికులను సురక్షితంగా బస్సు నుంచి దించేశారు. అనంతరం ఎవరికీ ఎటువంటి ప్రమాదం జరగలేదు. అయితే బస్సు మాత్రం పూర్తిగా దగ్ధమైనట్లు తెలిపారు.

# రాయలసీమ బలిజ మహాసంఘం ఆధ్వర్యంలో ఉచిత వివాహ పరిచయ వేదిక

అనంతపురం ఓల్డ్‌టౌన్, ఏప్రిల్ 15 ప్రభాతవార్త

రాయలసీమ బలిజ మహాసంఘం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని శ్రీనివాసనగర్‌లో వున్న బాలాజీ ప్రార్థనామందిరంలో ఈ నెల 30న బలిజ కులస్తులకు ఉచిత వివాహపరిచయ వేదిక ఏర్పాటు చేస్తున్నట్లు సంఘం అధ్యక్షులు పాముురాయ్ వెంకటేష్, పరిచయ వేదిక సమన్వయకర్త జివి రమణలు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పరిచయ వేదికలో పాల్గొనే వధువు, వరుడు తమ పేర్లను బయోడేటాతో సహా ముందుగా సంఘం కార్యాలయంలో రిజిస్టర్ చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు సంఘం కార్యాలయంలో గాని 9110538241కు సంప్రదించాలని వారు కోరారు.

# ప్రమాదంలో మరణించిన జనసేన క్రియాశీలక సభ్యుడు శ్రీనివాసులు

## - రూ.5 లక్షల పరిహారం అందించిన నాదెండ్ల మనోహర్

అనంతపురం అర్బన్, ఏప్రిల్ 15 ప్రభాతవార్త

జనసేన పార్టీ క్రియాశీలక సభ్య త్వం తీసుకున్న ప్రతి ఒక్కరికీ ప్రమాదపు బీమా వర్తింప చేస్తున్న విషయం విధితమే. ఈ క్రమంలో పుట్టపర్తి నియోజకవర్గ మావిళ్ల కుంటకు చెందిన జనసేన క్రియాశీలక సభ్యుడు శ్రీనివాసులు ఇటీవల ప్రమాదంలో మరణించారు. ఆయన కుటుంబానికి జనసేన అధ్యక్షులు పవన్‌కళ్యాణ్ చొరవతో జనసేన రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ శనివారం కర్నూలులో జరిగిన కార్యక్రమంలో బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.5 లక్షల బీమాచెక్ అందజే శారు. జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి, పుట్టపర్తి నియోజకవర్గ బాధ్యులు పత్తి చంద్రశేఖర్ మృతుడు శ్రీనివాస్ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా నిలవడంతోపాటు వారికి బీమా పరిహారం త్వరగా అందేలా కృషి చేసినందుకు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపా రు. కార్యక్రమంలో ఉమ్మడి అనంతపురం జిల్లా అధ్యక్షులు టిసి వరుణ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూధన్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి పత్తి చంద్రశేఖర్ జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న నాదెండ్ల మనోహర్

# యువత దేశాన్ని ముందుకు నడిపించాలి.. మాజీ మంత్రి శైలజానాథ్

### - బచ్చిన్ ఏ ప్లే స్కూల్‌లో .. ప్రీ ప్రైమరీ గ్రాడ్యుయేషన్ డే

అనంతపురం, ఏప్రిల్ 15 ప్రభాతవార్త బ్యూరో

స్థానిక రామ్‌నగర్‌లోని బచ్చిన్ ఏ ప్లే స్కూల్ చైర్మన్ దాదాగాంధీ ఆధ్వర్యంలో ప్రీ ప్రైమరీ గ్రాడ్యుయేషన్ డే శనివారం ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అనంతపురం మాజీ మంత్రి శైలజానాథ్, సామాజిక కార్యకర్త కెవి.రమణా విచ్చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పట్టాలను ప్రధానం చేశారు. అనంతరం శైలజానాథ్ మాట్లాడుతూ.. గ్రాడ్యుయేషన్ తర్వాత ఇంకా ముందు తరగతికి వెళ్లి బాగా చదువుకుని తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని భవిష్యత్తులో చాలా గొప్ప అవకాశాలు రానున్నాయని పేర్కొన్నారు. కెవి.రమణ మాట్లాడుతూ.. యూకేజీ పూర్తి అయిన విద్యార్థులు సృజనాత్మక దృష్టి కోణంలో విలువలతో కూడిన విద్యను అభ్యసించాలన్నారు. ఈ కార్యక్రమానికి పిల్లల తల్లిదండ్రులు విచ్చేసి వారి డ్యాన్స్ తిలకించి ఆనంద పడ్డారు. ఈ కార్యక్రమంలో స్కూల్ యాజ మాన్యం, ప్రిన్సిపాల్ సరితారెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

# ముగిసిన పదో తరగతి మెయిన్ పరీక్షలు

అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 15 ప్రభాతవార్త

పదో తరగతి రెగ్యులర్ మెయిన్ పరీక్షలు శనివారంతో ముగిసాయి, ఆఖరి రోజు అనంతపురం జిల్లా వ్యాప్తంగా 139 పరీక్ష కేంద్రాల్లో ఉదయం 9:30 గంటల నుంచి మధ్యాహ్నం 12:45 గంటల వరకు జరిగిన పదో తరగతి రెగ్యులర్ పరీక్షకు 30763 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 30369 మంది మాత్రమే హాజరై మిగిలిన 394 మంది గైర్హాజరయ్యారని డీఈఓ ఎం.సాయిరామ్, ఏసి గోవిందనాయక్ తెలిపారు. డీఈఓ ఒకటి, ఏసి ఒకటి, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు 35 కేంద్రాలను తనిఖీ చేశారు.

### 17న సాంస్కృతం రెండో పేపర్ పరీక్ష :

ఈనెల 17న సంస్కృతం రెండో పేపర్ పరీక్ష 60 సెంటర్లలో జరుగుతుందని, ఈ పరీక్ష 4101 విద్యార్థులు హాజరుకానున్నారు. అదే రోజు ఓరియంటల్ లాంగ్వేజ్ పేపర్ వన్ పరీక్ష, 18వ తేది పేపర్ 2 పరీక్ష రెండు సెంటర్లలో జరుగుతుందని, ఈ పరీక్షలకు 39 మంది విద్యార్థులు హాజరు కానున్నారు. అదే రోజు 19 సెంటర్ల్లలో ఒకేషనల్ పరీక్ష జరుగుతుందని, ఈ పరీక్షకు 1328 విద్యార్థులు హాజరు కానున్నారని డీఈఓ, ఏసి తెలిపారు. ఒకేషనల్ ఆన్సర్ పేపర్లను కెఎస్‌ఆర్ గర్ల్స్ హై స్కూల్‌లో అందజేయాలని లేదా పోస్ట్ చేయాలన్నారు.

# ముస్లింలకు ఖర్జూరం పంపిణీ

రాప్తాడు, ఏప్రిల్ 15 ప్రభాతవార్త

రాప్తాడు మండల పరిధిలోనే చిన్మయ నగర్, ఇందిరమ్మ కాలనీ, కళాకారుల కాలనీలో ఉన్న ముస్లింలకు రంజాన్ మాసం సందర్భంగా ఖర్జూర్ పండ్లు అందజేస్తామని ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి చెప్పారు. చెప్పిన విధంగానే స్థానిక మండల నాయకులు ఎంపిపి చిట్రెడ్డి జయలక్ష్మి సత్యనారాయణరెడ్డి, మండల కన్వీనర్ జూటూరు శేఖర్ ద్వారా చిన్మయ నగర్, ఇందిరమ్మ కాలనీ, కళాకారుల కాలనీకి వెళ్లి ముస్లిం సోదరులకు పండ్లు అందజే యడం జరిగింది. ఈ కార్యక్రమంలో వర్ధిరెడ్డి, గ్రామ నాయకులు, సచివాలయ కన్వీనర్, ముస్లిం సోదరులు, వాలెంటీర్లు తదితరులు పాల్గొన్నారు.



కర్జూరం తదితరాలను అందజేస్తున్న దృశ్యం

**CHANGE OF NAME**
I, BANALA AYESHA SULTHANA, D/o. BANALA ABDUL RAHIMAN, D.No. 12-122, Surya Nagar, Anantapur Town, Anantapur Dist. A.P. State - 515001, have changed my name to **BANALA AYESHA SULTANA** for all future purposes.

04ATP15_04ATP15.qxd 15-04-2023 PM 10:45 Page 1



# మనబడి నాడు-నేడు పనులు వేగవంతం చేయండి

పుట్టపర్తిరూరల్, ఏప్రిల్ 15, ప్రభాతవార్త

మనబడి నాడు-నేడు పథకం క్రింద వివిధ రకాల అభివృద్ధి పనులకై ప్రభుత్వం కొద్దిరోజుల క్రిందటే రూ.45 కోట్ల బిల్లులను విడుదల చేసిందని, పనులు త్వరితగతిన చేపట్టాలని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం పుట్టపర్తి లోని తన ఛాంబర్‌లో మనబడినాడు-నేడు పాఠశాల విద్యలో స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలు తదితర అంశాలపై విద్యాశాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో 1089 పాఠశాలల్లో వివిధ రకాల అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని, పాఠశాలల్లో చిన్న, పెద్ద రిపేర్లు అన్ని పూర్తీ చేయాలని, విద్యుత్ సరఫరా పనులను పెండింగ్‌లో ఉంచరాదని, ప్రహరి గోడ నిర్మాణాలు, కిచెన్ షెడ్లు, అదనపు తరగతి గదుల నిర్మాణాలు, పేయింటింగ్ పనులు, తాగునీటి సరఫరా తదితర పనులను వాయిదా వేయకుండా నిర్దేశిత గడువులోగా పూర్తీ చేసేందుకు దృష్టి సారించాలన్నారు. విద్యాశాఖ పరిధిలో స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలకు సంబంధించి నాలుగు ఇండికేటర్లను కేటాయించగా వాటి లక్ష్యాలను చేరుకునేందుకు కృషి చేయాలన్నారు. బడిబయట పిల్లలు ఒక్కరూ ఉండరాదని, అలాంటివారిని గుర్తించి బడికి వచ్చేలా చూడాలన్నారు. త్రాగు నీరు, విద్యుత్ సౌకర్యం 100% ఉండేలా చూడాలని, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు పాఠశాలలను తనిఖీ చేసినప్పుడు వీటిని గుర్తించి సంబంధిత ప్రధానోపాధ్యాయులకు తెలియజేయాలని, ప్రధానోపాధ్యాయులు వెంటనే సదరు సమస్యలను పరిష్కరించాలన్నారు. వారం రోజుల్లో బాలికలకు పూర్తీ స్థాయిలో మరుగుదొడ్లు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, వీటిపై ఎలాంటి ఫిర్యాదులు రాకుండా ప్రధానోపాధ్యాయులు చూసుకోవాలన్నారు. గ్లాస్ ఎన్రోల్ మెంట్ రిజిస్టర్ కూడా 100 శాతం ఉండాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యాశాఖ పరిధిలో కన్సిస్టెంట్ రిథమ్స్, ప్రైవేటు స్కూల్స్‌లో సీట్ల కేటాయింపు తదితర అంశాలపై సమీక్షి నిర్వహించారు. ఈసమావేశంలో సిపిఓ విజయ్‌కుమార్, గ్రామ, వార్డు సచివాయలయాల నోడల్ ఆఫీసర్ శివారెడ్డి, ఇన్‌చార్జ్ డిఇఓ మీనాక్షి, ఎపిఓ ప్రకాష్‌రెడ్డి, ఎంఐఎస్‌ప్లానింగ్ కో ఆర్డినేటర్ మదన్ తదితరులు పాల్గొన్నారు.



అధికారులను ఉద్దేశించి మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

**10 పరీక్షల ఆకస్మిక తనిఖీ :** బుక్కపట్నం మండల కేంద్రంలోని జడ్పిహెచ్‌ఎస్ బాలుర, బాలికల పాఠవాలలో జరిగిన 10వ తరగతి పరీక్షల్లో భాగంగా నిర్వహించిన చివరి సోషల్ స్టడీస్ పరీక్షను జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, 10వ తరగతి పరీక్షలు ప్రశాంతంగా, సజావుగా నిర్వహించడం జరిగిందన్నారు. పరీక్షలు సక్రమంగా నిర్వహించం పట్ల చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్లు, స్క్వాడ్‌లు, ఇన్విజిలేటర్లను, అలాగే పరీక్షల నిర్వహణలో పాల్గొన్న ప్రతి సిబ్బందికి కలెక్టర్ అభినందనలు తెలిపారు.

# ఆంధ్రప్రదేశ్‌ను అగ్రగామిగా చేయడమే జగనన్న లక్ష్యం

## - ప్రజల ఇంటి వద్దకే సంక్షేమ పథకాలు - గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే మాలగుండ్ల

గోరంట్ల, ఏప్రిల్ 15 ప్రభాతవార్త

వైసిపి ప్రభుత్వ హయాంలో అవినీతి రహిత పాలన సాధ్యమవుతోందని పెనుకొండ ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర్‌నారాయణ పేర్కొన్నారు. మండలంలోని మల్లాపల్లి గ్రామ పంచాయతీలో శనివారం సెంట్రల్‌బ్యాంకు డైరెక్టర్ పాటూరి శంకర్‌రెడ్డి, పాటూరి లక్ష్మిరెడ్డి, స్థానిక సర్పంచు శివానందల ఆధ్వర్యంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించగా ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు గ్రామంలోని మహిళలు హారతులు పట్టడంతో పాటు ప్రజలు పూలమాలలతో ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన ప్రతి గడపకు వెళ్లి దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయలేని విధంగా గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థ ప్రవేశపెట్టి ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఇంటి వద్దకే అందించడంలో భాగంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను అందించాలన్న ప్రధాన ఉద్దేశ్యంతో సచివాలయాల ద్వారా ఎలాంటి అవినీతికి తావివ్వకుండా అందించడం జరుగుతుందని 2024 ఎన్నికల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగనమోహన్‌రెడ్డిని ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసం, అవినీతి రహిత పాలన కోసం, కుల మతాలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందించడానికి ప్రతి ఒక్కరు ఆశీర్వదించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ప్రమీలమూర్తి, వైస్‌ఎంపిపి నాగభూషణంరెడ్డి, ఎంపిడిఓ రఘునాథగుప్తా, ఏపిఎం నారాయణ, మార్కెట్‌యార్డువైస్‌చైర్మన్ నూర్‌మహమ్మద్, కో ఆప్షన్ సభ్యులు డాక్టర్ బాష, మండల కన్వీనర్ లక్ష్మీనరసప్ప, ఏపి ఎన్‌జిఓ మాజీ ఉపాధ్యక్షులు సుబ్బారెడ్డి, సర్పంచులు సరోజానాగేనాయక్, అశ్వర్థరెడ్డి, నర్సి రెడ్డి, వాసుదేవనాయక్, నరసింహారెడ్డి (సమర), మిక్చర్ కృష్ణారెడ్డి, మల్లికార్జున, తదితరులు పాల్గొన్నారు.



సంక్షేమపథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే

# బిజెపి నేతలను అరెస్ట్ చేయాలంటూ ఉద్యోగ, కార్మిక సంఘాలు భారీ ర్యాలీ

## - ఎస్పీ కార్యాలయం ఎదటు బైఠాయింపు - ఉద్యోగులను బెదిరిస్తే ఖబడ్ధార్..అంటూ ఉద్యోగ,ఉపాధ్యాయ, కార్మిక సంఘాలు హెచ్చరిక

అనంతపురం, ఏప్రిల్ 15 ప్రభాతవార్త

బిజెపి నేతలైన లలిత్‌కుమార్, ఫయాజ్‌బాషాలను తక్షణం అరెస్ట్ చేయాలంటూ జెఏసి ఆధ్వర్యంలో ఉద్యోగులు, సిఐటియు, ఏఐటియుసి, ఎస్సీ ఎస్టీ సంఘాలు శనివారం ఎస్పీ కార్యాలయం వరకు భారీ ర్యాలీగా వెళ్లి బైఠాయించి నినాదాలు చేశారు. మూడు రోజుల క్రితం నిషేధిత ప్లాస్టిక్‌ను విక్రయిస్తున్న ఇరువురి వ్యాపార సముదాయలపై టాస్క్‌ఫోర్స్ దాడులు నిర్వహించి దాదాపు 3 టన్నుల సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను సీజ్ చేసి పొల్యూషన్ కంట్రోల్ బోర్డుకు స్వాధీనం చేసిన విషయం తెలిసిందే. ఈ సంఘటనపై మార్వాడి వర్తకులతో కలిసి బిజెపి నేతలు నగరపాలక సంస్థ కార్యాలయంకు చేరుకుని మేయర్ ఛాంబర్‌లోకి వచ్చి మేయర్ ఎదుటే అధికారులను అసభ్య పదజాలంతో దూషించిన విషయం తెలిసిందే. దీనిపై ఆగ్రహించిన ఉద్యోగులు, కార్మిక సంఘాలు బిజెపి నేతలను తక్షణం అరెస్ట్ చేయాలని గత రెండు రోజులుగా వివిధ రూపాల్లో ఆందోళన చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో శనివారం కూడా భారీ ర్యాలీ నిర్వహించి ఎస్పీ కార్యాలయంకు చేరుకుని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలు ఉద్యోగ, కార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతూ మేయర్ ఛాంబర్‌లోనే బట్టలు ఊడదీసి కొడతాం.. ఒక అమ్మకు..అబ్బకు పుట్టింటే.. అంటూ అధికారులను దూషించడం అమానుషం అన్నారు. ఉద్యోగులు ప్రభుత్వ నిబంధనల మేరకే విధులు నిర్వర్తిస్తారని, విధుల్లో వారిని అడ్డుకుని భయభ్రాంతులకు గురిచేయాలని చూస్తే ఎవరినీ ఉపేక్షించమని హెచ్చరించారు. ఎస్పీ, డిఎస్పీలు సిఎం పర్యటన ఏర్పాట్ల పరిశీలనలో వున్నందున సిఐలు జాకీర్ హుస్సేన్, శివరాముడు, శ్రీనివాసులు వినతిపత్రాన్ని స్వీకరించి, కేసు నమోదు చేసి తగు చర్యలు తీసుకుంటామని హామి ఇచ్చారు. ఈ ఆందోళన కార్యక్రమంలో ఈ ఏపిఎన్‌జిఓ జిల్లా అధ్యక్ష, కార్య దర్శులు బి.చంద్రశేఖర్‌రెడ్డి, డి. చంద్రమోహన్, ఉపాధ్యక్షులు రవికుమార్, జమీలా బేగం, ఆర్గనైజింగ్ కార్యదర్శి ప్రవీణ్‌కుమార్, కోశాధికారి బషీర్‌అహ్మద్, జాయింట్ సెక్రటరీలు అజయ్, లింగమేష్, నగర అధ్యక్ష, కార్య దర్శులు మనోహర్‌రెడ్డి, శ్రీధర్‌బాబు, సచివాలయ ఉద్యోగ సంఘం రాష్ట్ర కార్యదర్శి లక్ష్మినారాయణ, జిల్లా అధ్యక్షులు మల్లికార్జున, ఉపాధ్యక్షులు శివశంకర్, చిరంజీవి, హనుమంతు, జానీశంకర్, రామాంజినేయులు, సిఐటియు జిల్లా సెక్రటరీ నాగేంద్రకుమార్, నగర కార్యదర్శి వెంకటనారాయణ, సిఐటియు అనుబంధ మున్సిపల్ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నాగభూషణం, జిల్లా అధ్యక్షుడు ఏటిఎం నాగరాజు, కార్య దర్శి ఎర్రిస్వామి, మహిళా కార్యదర్శి లక్ష్మీనర మసమ్మ, ఏఐటియుసి మున్సి పల్ అనుబంధ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి రాజేష్, అధ్యక్షుడు రామకృష్ణ, నగరపాలక సంస్థ ఉద్యోగ సంఘం నాయకులతో పాటు కార్యాలయ కార్యదర్శి సంఘం శ్రీనివాసులు, ఆరోగ్య అధికారి డాక్టర్ గంగాధర్‌రెడ్డి, ఎస్సీ,ఎస్టీ ఐక్య పోరాట సమితి జిల్లా కార్యదర్శి సాకే హరి తదితరులు పాల్గొన్నారు.



ఎస్పీ కార్యాలయంకు భారీ ర్యాలీగా వెళుతున్న ఉద్యోగ, కార్మిక ఐక్య సంఘాలు

# నిన్ను నమ్మం చంద్రబాబు

## - చంద్రబాబును ప్రజలు కోరుకోవడం లేదు - జగనన్న సంక్షేమ పథకాల కంటే మిన్నగా చేస్తామని చెప్పే దమ్ము.. ధైర్యం ఉందా..? - పవన్‌కళ్యాణ్ రాజకీయ నాయకుడే కాదు - ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర్‌నారాయణ

పెనుకొండ, ఏప్రిల్ 15 ప్రభాతవార్త

నిన్ను నమ్మం చంద్రబాబు అంటూ ప్రజలు చీదరించుకుంటున్నారని పెనుకొండ ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర్‌నారాయణ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. శనివారం ఎమ్మెల్యే కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో పీపుల్స్ పల్స్ సర్వే ద్వారా ప్రజల నాడి తెలుసుకున్నామన్నారు. ప్రజలందరూ జగనన్న పాలనపై పూర్తి విశ్వాసంతో ఉన్నారని జగనన్నే మరోసారి ముఖ్యమంత్రిని చేసేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. జగనన్న పాలనలో ప్రజలు సమృద్ధికరంగా ఉన్నారని ప్రజల సుఖంగా ఉండడం చంద్రబాబు, నారా లోకేష్‌లు ఓర్వలేకపోతున్నారని ఎద్దేవా చేశారు. జగనన్న అమలు చేస్తున్న సంక్షేమ పథకాల కంటే మిన్నగా పథకాలు అందిస్తామని చెప్పే దమ్ము ధైర్యం చంద్రబాబుకు ఉందా అంటూ ప్రశ్నించారు. దేశంలోనే ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో రెండు లక్షల కోట్లను డిబిటి ద్వారా నేరుగా ప్రజల బ్యాంకు ఖాతాలలోకి చేరాయి అన్నారు. జగనన్న పాలనలో ప్రజలు సుఖ సంతోషాలతో ఉన్నారని వారికి మరింత చేరువయ్యేందుకు నువ్వేమా నమ్మకం జగన్ అనే నినాదంతో గడపగడపకు వెళ్లి వారి అభిప్రాయాలు తీసుకుని స్టిక్కర్లను అతికిస్తున్నామన్నారు. ఇది చూసి ఓర్వలేని తెలుగు దేశం పార్టీ శ్రేణులు పచ్చ మీడియాను అడ్డుపెట్టుకుని అనవసర రాద్ధాంతం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. పవన్ కళ్యాణ్ ఒక రాజకీయ నాయకుడే కాదని ప్రజల సమస్యల పట్ల ఆయనకు చిత్తశుద్ధి లేదని ఆయన ఎద్దేవా చేశారు. బిజెపితో పొత్తులో ఉండి విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ రాష్ట్ర అభివృద్ధి కోసం ఏ మాత్రం స్పందించ లేని వ్యక్తి పవన్‌కళ్యాణ్ అన్నారు. జగనన్న పాలనపై మాట్లాడే నైతిక హక్కు పవన్ కళ్యాణ్‌కు లేదని ఆయన మండి పడ్డారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ నాగలూరు బాబు, పట్టణ కన్వీనర్ బోయ నరసింహులు, వైఎస్‌ఆర్‌సిపి నాయకులు రామ్మోహన్‌రెడ్డి, మునిమడుగు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర్ నారాయణ

# అర్హులందరికి నవరత్నాలు

## - ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

తాడిపత్రిఅర్బన్, ఏప్రిల్ 15 ప్రభాతవార్త

అర్హులందరికి నవరత్నాలు అందించే బాధ్యత వైకాపా ప్రభుత్వానిదేనని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని 34వవార్డులో శనివారం నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం నవరత్నాల ద్వారా అర్హులైన వారం దరికి ఇళ్లు, ఫించన్లు, రేషన్‌కార్డు తదితర సంక్షేమపథకాలను అందిస్తోందన్నారు. వాలంటీర్లు ఆయా గృహాల వద్దకు వచ్చి గృహాల్లో అర్హత వున్న వారిని గుర్తించి వారికి పథకాలను అందిస్తారన్నారు. అదేవిధంగా ప్రభుత్వం నుండి ప్రజలకు అందుతున్న పథకాలు, రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని వివరించడంతో పాటు వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు ఏ సమస్య వున్నా అధికారులకు తెలియచేసినా, తమకు తెలియ చేసినా వెంటనే పరిష్కరించేలా చర్యలు చేపడతామని ఆయన తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే పెద్దారెడ్డి

# .చందనలో గడపగడపకు మన ప్రభుత్వం

యాడికి, ఏప్రిల్ 15 ప్రభాతవార్త

మండలంలోని చందన గ్రామంలో శనివారం ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ఆధ్వర్యంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్య క్రమాన్ని నిర్వహించారు. ప్రభుత్వ పథకాలను వివరిస్తూ ప్రజల సమస్యలను తెలుసుకుంటూ నవరత్నాల గురించి వివరిస్తూ గడపగడపకు కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు ప్రభుత్వ పథకాలతో పాటు నవరత్నాలు లబ్ధిదారులకు అందుతున్నాయా లేదా అని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రజల సమస్యలు క్షేత్రస్థాయిలో అడిగి తెసుకున్నారు. వేసవి కాలాన్ని దృష్టిలో వుంచుకుని తాగునీటి సమస్య రాకుండా ప్రజలకు నిరంతరం తాగునీరు సరఫరా అయ్యేలా అధికారులు, ప్రజాప్రతినిధులను ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ జెడ్‌పిటిసి వెంకటరామిరెడ్డి, బాలరమేష్‌బాబు, బ్రహ్మానందరెడ్డి, చందన శివ, వెంకటరామిరెడ్డి, పద్మనాభరెడ్డి, తలారి నాగేష్, రషీద్, తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కేతిరెడ్డి

# సీఎం పర్యటనను విజయవంతం చేద్దాం

## - పార్టీ శ్రేణులతో ఎమ్మెల్యే అనంత పిలుపు

అనంతపురం సిటీ, ఏప్రిల్ 15 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నార్పలలో నిర్వహించనున్న బహిరంగ సభను జయప్రదం చేద్దామని అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పార్టీశ్రేణులకు సూచించారు. ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి శనివారం తన నివాసంలో వైసీపీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈ నెల 17న జగనన్న వసతి దీవెన కార్యక్రమంలో పాల్గొనేందుకు శింగనమల నియోజకవర్గ పరిధిలోని నార్పల మండల కేంద్రానికి రానున్నారన్నారు. కార్యక్రమంలో అర్బన్ నియోజకవర్గ పరిధిలోని పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సూచించారు. సమావేశంలో పలువురు పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



పార్టీ నేతలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అనంత

# జగనన్నే మా నమ్మకంకు ప్రజల బ్రహ్మారథం పడుతున్నారు

## - సంక్షేమ పథకాల లబ్ధిదారులు సంతోషంగా స్టిక్కర్లు అతికించుకుంటున్నారు - వైసీపీ జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య

అనంతపురం సిటీ, ఏప్రిల్ 15 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్నే మా నమ్మకం కార్యక్రమానికి ప్రజలు బ్రహ్మారథం పడుతున్నారని వైసీపీ జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య పేర్కొన్నారు. జిల్లా వైకాపా కార్యాలయంలో రాష్ట్ర ఉర్దు అకాడమీ, నాటక అకాడమీ యాదవ కార్పోరేషన్, ఆర్టిసి రీజనల్ చైర్మన్లు నదీమ్ అహ్మద్, రాగే హరిత, హరీష్ యాదవ్, మాల్యవంతం మంజుళ, ఏడిసిసి బ్యాంకు చైర్మన్ లిఖితలతో కలిసి జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 7న ప్రారంభించిన జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం ఇప్పటి వరకు 50శాతం పైగా పూర్త అయిందన్నారు. ప్రభుత్వం ద్వారా లబ్ధి పొందిన ప్రతి కుటుంబం కార్యక్రమంలో స్వచ్ఛందంగా పాల్గొంటున్నారని పేర్కొన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు 98శాతంపైగా అమలు చేయడంతోపాటు పార్టీలు, కులాలు, మతాలు చూడయకుండా గడప వద్దకే సంక్షేమ పథకాలు అందిస్తుండటం పట్ల ప్రజలు సంతోషాన్ని వ్యక్తం చేసున్నారన్నారు. జేసిఎస్ కన్వీనర్లు, గృహసారధులను ప్రజలు ఆత్మీయతతో ఆదరిస్తూ సంక్షేమ పథకాల అమలు తీరు పట్ల చేపడు తున్న సర్వే పట్ల సానుకూలత వ్యక్తం చేస్తూ మిస్డ్ కాల్ కార్యక్రమంలో భాగ స్వామ్యం అవుతున్నారని పేరొ్కన్నారు. అదే విధంగా వారి ఇళ్లతోపాటు మొబైల్‌లకు స్వచ్ఛందంగా స్టిక్కర్లు అతికించుకుంటున్నారని పేర్కొన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేస్తున్న పార్టీశ్రేణులకు, సహకరిస్తున్న ప్రజలకు ఆయన ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు.



మాట్లాడుతున్న వైసీపీ జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య

# అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా సీఎం జగన్ పాలన

## - వైసీపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షులు ఉమ్మడి మధన్‌మోహన్‌రెడ్డి

అనంతపురం సిటీ, ఏప్రిల్ 15 ప్రభాతవార్త

రాష్ట్రంలో అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగనమోహన్‌రెడ్డి సుపరిపాలన అందిస్తున్నారని, మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమంలో ఎక్కడకెళ్లినా ప్రజలు ఇదే భావనను వ్యక్తం చేస్తున్నారని, వైసీపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షులు ఉమ్మడి మధన్‌మోహన్‌రెడ్డి పేర్కొన్నారు.

అర్బన్ నియోజకవర్గ పరిధిలని నారాయణపురం పంచాయితీలో శనివారం మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలోయువజన విభాగం జిల్లా అధ్యక్షులు ఉమ్మడి మధన్‌మోహన్‌రెడ్డి జేసిఎస్ కన్వీనర్, వైసీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఆలమూరు శ్రీనివాస్‌రెడ్డితో కలిసి ఇంటింటికీ వెళ్లి ఆయా కుటుంబాలకు అందిన సంక్షేమ పథకాలను వివరించారు. ఇదే సందర్భంలో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల అమలు తీరు భవిష్యత్తులో వాటి కొనసాగింపు ఆవశ్యకత, రాబోవు రోజుల్లో మరోమారు వైసీపీ ప్రభుత్వానికి అండగా నిలుస్తారా అన్న అంశాలపై ప్రజాభిప్రాయాన్ని సేకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పార్టీలు, కులాలు, మతాలు చూడకుండా ప్రజల గుమ్మం వద్దకే సంక్షేమ పథకాలు అందిస్తున్న తీరుపట్ల ప్రజల్లో సంతృప్తి వ్యక్తం అవుతోందన్నారు. 2024 ఎన్నికల్లో ప్రజలు మరోమారు వైసీపీ ప్రభుత్వాన్ని కోరుకుంటున్నారని, వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచు ఉమ్మడి జగన్‌మోహన్‌రెడ్డి, నాయకులు సత్తిరెడ్డి, ఎంపిటిసి నాగేంద్ర, ఎంఎల్‌ఓ దామోదర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు వివరిస్తున్న ఉమ్మడి మధన్‌మోహన్‌రెడ్డి

# గురుకుల పాఠశాలకు చెందిన ఓ విద్యార్థిని సమాచారం గల్లంతు ?

## - సదరు విద్యార్థిని అదృశ్యంపై గోప్యంగా ఉంచిన యాజమాన్యం - బాలిక ఆచూకి కోసం తల్లిదండ్రుల ఫిర్యాదు

ఓబుళదేవరచెరువు, ఏప్రిల్ 15, ప్రభాతవార్త : శ్రీ సత్యసాయి జిల్లా పరిధిలోని ఓ గురుకుల పాఠశాలకు చెందిన ఓ మైనర్ విద్యార్థిని సమాచారం గల్లంతయినట్లు సర్వత్రా విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. సదరు మైనర్ విద్యార్థిని శనివారం 10వ తరగతి ఆఖరి పరీక్ష సోషియల్ పరీక్ష పూర్తిఅయిన తరువాత గురుకులానికి రాకుండా అటునుంచి అటే అదృశ్యమైనట్లు తెలిసింది.

10వ తరగతి పరీక్ష పూర్తిఅయిన పిమ్మట తల్లిదండ్రులు గురుకులానికి వచ్చి తమ పిల్లలను వెంట తీసుకుపోవాల్సి ఉంది. అయితే వారు గురుకులానికి వెళ్లిన సమయంలో ఆ తల్లిదండ్రులకు చెందిన ఆ విద్యార్థిని అక్కడ లేదని వారికి స్పష్టంగా తెలిసింది. కాగా తమ కుమార్తె ఎక్కడికి వెళ్లిందని, పరీక్ష పూర్తిఅయిన తరువాత వారి పూర్తి రక్షణ బాధ్యతలు మీపైనే ఆధారపడి ఉన్నాయని గురుకులానికి చెందిన ఉన్నతాధికారిని ప్రశ్నించగా ఆ అధికారి మౌనం వహించి ఏమీ ఎరుగనట్లుగా మిన్నకుండిపోయినట్లు సమాచారం. వాస్తవానికి ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల మేరకు వారి ఆదేశానుసారం పరీక్ష ఆఖరి రోజున వారి పూర్తిగా రక్షణ కవచంలా నిలిచి వారి బాధ్యత తీరిపోయినట్లుగా వారి తల్లిదండ్రులకు అప్పచెప్పడం వారి కింకర్తవ్యం. అయితే ఇందుకు విరుద్ధంగా సదరు గురుకులానికి చెందిన యాజమాన్యం వ్యవహరించి బాలిక ఆచూకి గల్లంతులో వారి పూర్తి నిర్లక్ష్య దోరణి స్పష్టంగా కనపడుతుందన్న ఆరోపణలు గుప్పుమంటున్నాయి. మధ్యాహ్నం ఒంటి గంట నుంచి సాయంత్రం 7 గంటల వరకూ విద్యార్థిని ఆచూకి కోసం తమకు తెలిసిన వారు బంధువుల, స్నేహితుల వద్ద సైతం వాకబు చేయగా ఎలాంటి సమాచారం వారికి తెలియలేదని తెలిసింది. చివరకు వారు దిక్కుతోచక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలుస్తోంది. ఏదిఏమైనా గురుకులానికి చెందిన ఓ 10వ తరగతి విద్యార్థిని అదృశ్యం కావడం వెనుక యాజమాన్యం చూపిస్తున్న నిర్లక్ష్య వైఖరి, వారి వ్యవహార శైలి స్పష్టంగా తెలుస్తోందిని పలువురు బాహాటంగా విమర్శస్తున్నారు.

# అరుదైన యూరాలజీ సమస్యకు పరష్కారంచూపిన కిమ్స్ సవేరా వైద్యులు

అనంతపురం సిటీ, ఏప్రిల్ 15 ప్రభాతవార్త

అత్యంత అరుదుగా తలెత్తే యూరాలజీ సమస్యకు కిమ్స్ సవేరా వైద్యులు శస్త్ర చికిత్స నిర్వహించి సమస్యకు శాశ్వత పరిష్కారించి అందరి మన్ననలు పొందారు. రాయలసీమలోనే తొలిసారిగా ఇలాంటి శస్త్ర చికిత్స నిర్వహించిన ఘనతను కిమ్స్ సవేరా వైద్యులు సాధించారు. కిమ్స్ సవేరా ఆసుపత్రి కన్సల్టెంట్ యూరాలజిస్ట్ నరేంద్రనాథ్‌లోకారే వెల్లడించిన వివరాల మేరకు.. జిల్లాలోని గుంతకల్లు ప్రాంతానికి చెందిన 40 ఏళ్ల మహిళ గత కొన్నేళ్లుగా నవ్వినా, దగ్గినా, తుమ్మినా, కాసేపు వ్యాయామం చేసినా ఉన్నట్లుండి నియంత్రణ లేకుండా మూత్ర విసర్జన కావించబడేదన్నారు. అత్యంత అరుదుగా మాత్రమే ఇలాంటి సమస్యలు తలెత్తుతాయని, ఇలాంటి వాటిని ఎస్‌యు ఐగా బావిస్తారన్నారు. ఇలాంటి సమస్యకు బెంగుళూరు, హైదరాబాద్ వంటి నగరాల్లో నే చికిత్సను అందించే సౌలభ్యం ఉందని, తొలిసారిగా రాయలసీమలోని అనంతపురం కిమ్స్ సవేరా వైద్యశాలలో శస్త్ర చికిత్స నిర్వహించి సమస్యకు పరిష్కారం చూపడమే కాకుండా రోగిని రెండురోజుల వ్యవధిలోనే డిశ్చార్జ్ చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా పలువురు కిమ్స్ సవేరా వైద్యులను అభినందించారు.



బాధితురాలితో సవేరా ఆసు పత్రి వైద్యులు నరేంద్ర నాథ్ లోకారే

# ఎన్నికల సామాగ్రి గదులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి

అనంతపురం కలెక్టరేట్, ఏప్రిల్ 15 ప్రభాతవార్త

జిల్లా కేంద్రంలోని పాత ఆర్డీఓ కార్యాలయంలో భద్రపరిచిన ఎన్నికల సామాగ్రి గదులను శనివారం జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి పరిశీలించారు. ఈవిఎంలు భద్రపరిచిన గదులను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ వుండాలని అధికారులను ఆదేశించారు. గదుల్లో పొడి వాతావరణం వుండేలా చూసుకోవాలన్నారు.

గోడల్లో ఏమాత్రం చెమ్మ కనిపించినా తన దృష్టికి తీసుకరావాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ గాయత్రీదేవి, ఎన్నికల డిప్యూటి తహశీల్దార్ భాస్కర్, రాజకీయ పార్టీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.





ఎన్నికల సామాగ్రి గదులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి

# సీఎం పర్యటనను జయప్రదం చేయాలి

## - రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

అనంతపురం, ఏప్రిల్ 15 ప్రభాతవార్త బ్యూరో

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అనంతపురం జిల్లా పర్యటనను విజయవంతం చేయాలని రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి పిలుపునిచ్చారు. శింగనమల నియోజకవర్గం నార్పలలో ఈ నెల 17న జరిగే జగనన్న వసతి దీవెన కార్యక్రమంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాల్గొంటారని ఎమ్మెల్యే తెలిపారు. రాప్తాడు నియోజకవర్గంలోని అన్ని మండలాల నుంచి వైఎస్‌ఆర్‌సిపి నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, వివిధ కార్పోరేషన్ల డైరెక్టర్లు, అభిమానులు పెద్ద ఎత్తున తరలిరావాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.

రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

